జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 119 విశాఖపట్నం | గురువారం 13 జనవరి 2022 | 8 పేజీలు | వెల : 5.00

## యువతలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు..

# ప్రజాస్వామ్యంపై స్పృహ ఉండాలి




ఢిల్లీ: భారతదేశంలోని యువతలో సాంకేతిక పరిజ్ఞానం పట్ల క్రేజ్ ఉంటే, ప్రజాస్వామ్యంపై స్పృహ కూడా ఉండాలన్నారు ప్రధాని నరేంద్ర మోడీ. దేశ యువతకు శ్రమ శక్తి ఉంటే, భవిష్యత్తు గురించి స్పష్టత కూడా ఉంది. అందుకే నేడు భారతదేశం చెప్పేది రేపటి వాణిగా ప్రపంచానికి వినిపించాలన్నారు. యువతను డెమొగ్రాఫిక్ డివిడెండ్‌గా అలాగే అభివృద్ధి డ్రైవర్‌గా పరిగణిస్తుందన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం దాదాపు రూ.23 కోట్లతో సిద్ధం చేసిన కామరాజర్ మణిమండపాన్ని ప్రధాని నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. అలాగే, తమిళనాడులో కొత్తగా 11 ప్రభుత్వ వైద్య కళాశాలలను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ రోజు ప్రపంచం భారతదేశాన్ని ఒక ఆశతో, విశ్వాసంతో చూస్తోందన్నారు. భారత ప్రజల్లో ఎక్కువగా యువకులేనని, వారి మనస్సు కూడా యవ్వనంగా ఉందని ప్రధాన మంత్రి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఉన్న యువ తరం దేశం కోసం సర్వస్వం త్యాగం చేయడానికి క్షణం కూడా ఆలోచించలేదన్నారు. ప్రతి యువతకు ప్రజాస్వామ్యం స్పృహ ఉండాలన్నారు. భారతదేశ యువతకు శ్రమ శక్తి ఉంటే, భవిష్యత్తు గురించి స్పష్టత కూడా ఉంది. అందుకే నేడు భారతదేశం చెప్పేది రేపటి వాణిగా ప్రపంచం పరిగణిస్తుంది. 25వ యూత్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన సందర్భంగా ప్రధాన మంత్రి, 'మీ అందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు. భారతమాత గొప్ప బిడ్డ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయనకు నమస్కరిస్తున్నాను. స్వామి వివేకానంద జన్మదినాన్ని ప్రతి సంవత్సరం జనవరి 12న యువజన (మిగతా 2లో..)

## స్నేహా హౌసింగ్ సొసైటీ ఇంచార్జ్ గా మనోరంజన్ నియామకం,మ్యాక్స్ సి ఈ ఓ బాధ్యతలు నిర్వహించనున్న అల్లాడి పున్నారావు



అల్లాడి పుల్లారావు | మనోరంజన్

హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :విశాఖ స్నేహా మ్యాక్స్ లో సి ఈ ఓ గా చాలా కాలంగా విధులు నిర్వహించిన మనోరంజన్ ను స్నేహా హౌసింగ్ సొసైటీ ఇంచార్జ్ గా నియమించారు స్నేహా సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. స్నేహా మ్యాక్స్ బాధ్యతలు అల్లాడి పున్నారావు కి అప్పగించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కటికల శివ భాగ్యారావు సమక్షంలో ఇరువురు బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా నియమితులైన మనోరంజన్,పున్నారావులకు పలువురు స్నేహా సంస్థల సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆనందయ్యపై ఆయుష్ శాఖ సీరియస్



అమరావతి: కృష్ణపట్నం ఆనందయ్యపై ఆయుష్ శాఖ సీరియస్ అయింది. ఒమైక్రాన్ పేరుతో మందు పంపిణీపై ఆనందయ్యకు ఆయుష్ శాఖ నోటీసులిచ్చింది. మందుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. ఆనందయ్య పంపిణీ చేస్తోన్న ఒమైక్రాన్ మందుకు అనుమతి లేదని ఆయుష్ కమిషనర్ రాములు తెలిపారు. అనుమతి లేకుండా పంపిణీ ఎలా చేస్తారంటూ నోటీసులు ఇచ్చామని చెప్పారు. ఒమైక్రాన్ మందులో ఏమేం పదార్థాలు వాడుతున్నారో, చెప్పాలని ఆనందయ్యకు నోటీసుల్లో స్పష్టం చేశామన్నారు. ఆనందయ్య సమాధానం బట్టి తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. లైసెన్స్ కోసం యూజర్ ఐడీ, పాస్ వర్డ్ తీసుకున్నారని, కానీ ఇప్పటి వరకు దరఖాస్తు పెట్టలేదన్నారు. ఆనందయ్య అప్లికేషన్ పెడితేనే లైసెన్స్ లభిస్తుందని పేర్కొన్నారు.

## వివేకానందుని మార్గం అందరికీ ఆదర్శం

### ఐటీసీ ఫైవ్ స్టార్ హోటల్‌ను ప్రారంభించిన సీఎం జగన్



అమరావతి: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులు అర్పించారు. 'అత్యున్నత లక్ష్యానికి జీవితాన్నంతా ధారపోయమని సందేశాన్నిచ్చిన సంస్కరణవాది, విశ్వమానవుడు వివేకానందుని జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి. దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన వివేకానందుని మార్గం అందరికీ ఆదర్శం' అని సీఎం జగన్ ట్వీట్ చేశారు. యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఎం జగన్ యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం గుంటూరు జిల్లాలో పర్యటించారు. విద్యానగర్‌లోని ఐటీసీ హోటల్స్ ఫైవ్ స్టార్ హోటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. అభివృద్ధిలో ఐటీసీ ప్రముఖ పాత్ర పోషిస్తోందని తెలిపారు. ఐటీసీ పలు అవకాశాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. అందులో ఒకటిగా గుంటూరులో ఫైవ్ స్టార్ హోటల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. గుంటూరు? నగరంలో ఐటీసీ ఫైవ్ స్టార్ హోటల్‌ను నెలకొల్పడం ఆనందం కలిగిస్తోందని సీఎం చెప్పారు. ఐటీసీ భాగస్వామ్యంతో ముఖ్యంగా వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ముందుకు వెళ్తామని సీఎం జగన్ పేర్కొన్నారు.

## తెలుగు ప్రజలకు సీఎం జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు



తాడేపల్లి: మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ విశిష్టతను సీఎం వివరించారు. 'మనవైన అచ్చ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు, సొంత గ్రామాలమీద మమకారానికి.. రైతులకు, వ్యవసాయానికి మనమంతా ఇచ్చే గౌరవానికి, తెలుగువారికంటూ ప్రత్యేకమైన కళలకు సంక్రాంతి పండుగ ప్రతీక' అని సీఎం జగన్ అన్నారు. 'భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్లు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకువచ్చాయని.. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలి' అని ఆయన ఆకాక్షించారు.


## ప్రైవేట్ ట్రావెల్స్‌పై సర్కార్ కొరడా..

### నిబంధనలు ఉల్లంఘిస్తే సీరియస్ యాక్షన్..



అమరావతి : సంక్రాంతి పండగ సీజన్ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు ట్రావెల్స్ పై రవాణా శాఖ అధికారుల దాడులు ముమ్మరం చేసింది. అధిక రేట్లు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఏపీ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. రవాణా శాఖ అధికారులు బృందాలుగా విడిపోయి దాడులు చేస్తున్నాయి. కాంట్రాక్టు, క్యారేజి, ప్రైవేటు వాహనాలపై రవాణా శాఖ చెక్ చేస్తున్నారు. ట్యాక్సు, పర్మిట్, ఫిట్నెస్ లేని వాహనాలు, అధిక రేట్ల వసూళ్లపై విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏ బస్సులైనా కోవిడ్ ప్రోటోకాల్ నుసరించకపోయినా, అధిక రేట్లు వసూలు చేసినా, (మిగతా 2లో..)

## ఏపీలో భారీగా పెరిగిన కరోనా కేసులు



అమరావతి: ఏపీలో కరోనా కేసులు భారీగా పెరిగాయి. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలో కొత్తగా 3,205 కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ రోజు నమోదయిన కేసులతో కలిపి ఏపీలో మొత్తం 20,87,879కు కరోనా కేసులు చేరాయి. రాష్ట్రంలో కరోనాతో 14,500 మంది మృతి చెందారు. ప్రస్తుతం ఏపీలో 10,119 కరోనా యాక్టివ్ కేసులున్నాయి. కరోనా నుంచి ఇప్పటివరకు 20,63,255 మంది కోలుకున్నారు. శరవేగంగా వ్యాపించే ఒమైక్రాన్ ప్రభావం రాష్ట్రంలోనూ కనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే వేరియంట్ వ్యాప్తి ప్రారంభమైంది. దీని స్వభావం రీత్యా కేసులు భారీగా పెరిగే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత పాజిటివ్‌లలో 95% లక్షణాలు లేనివారేనని, వీరితోనే ఎక్కువ (మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

## ఓమిక్రాన్, డెల్టా వైరస్‌కు కోవాక్సిన్ బూస్టర్ డోస్‌తో చెక్..

### కీలక ప్రకటన చేసిన భారత్ బయోటెక్




హైదరాబాద్ : భారత్ బయోటెక్ కీలక ప్రకటన చేసింది. కరోనా రెండు వేరియంట్లకు కోవాక్సిన్ బూస్టర్ డోస్‌తో చెక్ పెట్టవచ్చని వెల్లడించింది. దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. వ్యాక్సినేషన్ ప్రచారానికి పెద్దపీట వేయడంతో పాటు.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రతిరోజూ కొత్త మార్గదర్శకాలను జారీ చేస్తోంది. అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని కోరుతోంది. ఇంతలో, భారత్ బయోటెక్ వ్యాక్సిన్ గురించి మరో పెద్ద వాదన చేసింది. భారత్ బయోటెక్ వ్యాక్సిన్ బూస్టర్ డోస్ కరోనా, ఓమిక్రాన్, డెల్టా రెండు వేరియంట్‌లను తటస్థీకరించగలదని పేర్కొంది. అంతకుముందు శనివారం భారత్ బయోటెక్ ట్రయల్‌లో కోవాక్సిన్ బూస్టర్ డోస్ ఎటువంటి దుష్ప్రభావాలను చూపలేదని, వైరస్ అన్ని వేరియంట్‌ల నుండి దీర్ఘకాలిక రక్షణను ఇస్తుందని తెలిపింది. ట్రయల్ సమయంలో బూస్టర్ డోస్ తీసుకున్న తర్వాత.. రెండు డోస్‌లతో పోలిస్తే వ్యక్తులలో యాంటీబాడీస్ 5 రెట్లు పెరిగాయని భారత్ బయోటెక్ ఒక ప్రకటనలో తెలిపింది. భారత్ బయోటెక్ ప్రకటన ప్రకారం "బూస్టర్ డోస్ తీసుకున్న తర్వాత.. ప్రజలు CD4, CD8 కణాల పెరుగుదలను చూశాము. దీని కారణంగా కోవాక్సిన్ కరోనా వైరస్ నుండి సుదీర్ఘ రక్షణను అందిస్తుంది. విచారణ సమయంలో దుష్ప్రభావాల రేటు చాలా తక్కువగా ఉన్నట్లు గమనించబడింది.

జనవరి 10 నుంచి బూస్టర్ డోస్..

దేశంలో జనవరి 10 నుండి ఆరోగ్య సంరక్షణ కార్యకర్తలు, ఫ్రంట్‌లైన్ కార్మికులు, 60 ఏళ్లు పైబడిన వారికి కోవిడ్-19 వ్యాక్సిన్‌ని అదనపు మోతాదు (బూస్టర్ డోస్) ఇస్తున్నారు. దీని కోసం కోవాక్సిన్ మాత్రమే వాడుతున్నారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, రెండవ డోస్ తేదీ నుండి 9 నెలలు అంటే 39 వారాలు పూర్తయిన తర్వాత మూడవ డోస్ ఇస్తున్నారు. కోవిషీల్డ్ మొదటి రెండు డోస్‌లు తీసుకున్న వారికి కోవిషీల్డ్ వ్యాక్సిన్‌ను, వ్యాక్సిన్ తీసుకున్న వారికి వ్యాక్సిన్‌ను అందజేస్తామని మంత్రిత్వ శాఖ తెలిపింది. (మిగతా 2లో..)

# ప్రతీ నియోజకవర్గంలో ఒక కోవిడ్ కేర్ సెంటర్ ఏర్పాటు

### సబ్ కలెక్టర్ సి. విష్ణుచరణ్



భీమవరం, జనవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రతీ నియోజకవర్గంలో ఒక కోవిడ్ కేర్ సెంటరును ఏర్పాటు చేసి థర్డ్ వేవ్ వచ్చినా సమర్థంగా ఎదుర్కొనేవిధంగా కోవిడ్ మేనేజ్మెంట్ ఉండాలని దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గ కేంద్రాలు మరియు మండలాలలో కొవిడ్ కేర్ సెంటర్ల ఏర్పాటుకు అనువైన భవనాల్ని గుర్తించి మౌళిక సదుపాయాలతో సిద్ధం చేస్తున్నామని నరసాపురం సబ్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తెలిపారు. భీమవరం మండలం తాడేరు కోవిడ్ కేర్ సెంటరును బుధవారం సాయంత్రం ఆయన అధికారులతో కలసి పరిశీలించి పలు సూచనలు జారీచేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ కనీసం 200 పడకలు ఏర్పాటుచేసేందుకు పాఠశాలలు తప్ప కళ్యాణ మండపాలు, మల్టీ స్టోర్ భవనాల వంటివి గుర్తిస్తున్నామని ఈవిషయంలో మండల ప్రత్యేక అధికారులు స్థానిక తహశీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించామని వీరు గుర్తించిన భవనం కోవిడ్ కేర్ సెంటర్ నిర్వహణకు అనువుగా ఉన్నది, లేనిది పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కోవిడ్ కేర్ సెంటర్లో రాకపోకలకు రెండు మార్గాలు ఉండేలా అగ్నిమాపక నివారణ భద్రతచర్యలు వుండేలా ఎక్కువ సంఖ్యలో టాయిలెట్లు ఉండేలా చూడాలన్నారు. కోవిడ్ కేర్ సెంటరుకు అంబులెన్సు అందుబాటులో ఉంచాలని, మూడు షిఫ్టులు వారీగా డ్రైవర్లను అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ప్రతి కొవిడ్ కేర్ సెంటర్లో మెడికల్ ఆఫీసరుతో పాటు పారామెడికల్ సిబ్బంది, ప్రతి 30 పడకలకు మూడు షిఫ్టుల్లో ఇద్దరు నర్సులు, ఒక సహాయకులు ఉండేలాగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి 30 పడకలకు ఒక పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉంచాలని కోవిడ్ కేర్ సెంటరుకు వచ్చే పేషెంట్లకు ఒక బకెట్, మగ్గు, సోపు, టూత్ పేస్ట్ తదితర వస్తువులతో కూడిన కిట్ అందజేయాలని సూచించారు. ప్రతి సెంటర్లో మొబైల్ ఎక్స్ రే, పల్స్ ఆక్సీమీటర్ తదితర వైద్యపరికరాలు అందుబాటులోఉంచాలని హెల్ప్ డెస్క్ లో నోడల్ అధికారి పేరు, పడకల సంఖ్య తదితర వివరాలను అందుబాటులో ఉంచాలని, కంప్యూటరుతో పాటు రెండు ల్యాండ్ లైన్ ఫోనులు ఏర్పాటు చేయాలన్నారు. పేషెంట్ అడ్మిషన్, ఇన్వెస్టిగేషన్ వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ఇందుకు సంబంధించిన ఆధార్ కార్డు, మొబైల్ ఐడి తదితర వివరాలను రిజిస్ట్రేషన్ చేయాలని తద్వారా రోగికి సంబంధించిన బంధువులకు వారి వివరాలను పంపేందుకు వీలు కలుగుతుందని అన్నారు. కోవిడ్ కేర్ సెంటర్లో చేరిన పేషెంట్లు ఏడు రోజుల అనంతరం ఎటువంటి వ్యాధి లక్షణాలు లేవని స్పష్టమైతే వారిని డిశ్చార్జ్ చేసి, అదే సందర్భంలో సమీప పీఎస్ పరిధిలో పేషెంట్ ఆరోగ్య పరిస్థితిని మరో వారం రోజులు పర్యవేక్షించడం చెయ్యాలన్నారు. ప్రత్యేకంగా 104 కాల్ సెంటరును మరింత పటిష్టం చేయాలని ఇదే సమయంలో కాల్ సెంటర్లో టికెట్స్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఫీవర్ సర్వేను పూర్తిచేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ విష్ణుచరణ్ ఆదేశించారు. సబ్ కలెక్టర్ వెంట తహశీల్దారు ఏ.వి. రమణారావు, పురపాలక కమీషనరు యం.శ్యామల, నోడల్ అధికారి శ్రీనివాసరావు, డాక్టర్ సుగుణరాజు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నిరులాలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



గుంటూరు.ప్రజాపాలన :గుంటూరు, పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో అత్యంత వైభవంగా గత



మూడు రోజులుగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.పాతూరి రాధిక వెల్లడించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిరులా కళాశాల విద్యార్థినులకు, ఎంబీఏ విద్యార్థినులకు ముగ్గులు, గాలిపటాల ఎగురవేత, మెహందీ తదితర పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. వీటితో పాటుగా భోగిమంటలు, బొమ్మల కొలువులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బుధవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు వకృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసినట్లు ప్రిన్సిపాల్ రాధిక వెల్లడించారు.

## మద్యం అక్రమ రవాణా



గన్నవరంప్రజాపాలన ప్రతినిధి జనవరి12: గన్నవరం మండలం, సూరంపల్లి, పోలవరం కాలువ గట్టు పై, సూరంపల్లి గ్రామానికి చెందిన బొవెమ్మాతు శ్రీనివాసరావు 100 సీసాల (180 మీ.లీ ) ఆంధ్ర మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేయడమైంది

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వీరవల్లీ కి చెందిన వ్యక్తికి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ఆర్థిక సాయం



గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి జనవరి12: బాపులపాడు మండలం వీరవల్లీ షేక్ సికందర్ రోడ్డు ప్రమాదంలో త్రీవంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం రోజువారి జీవనం సాగించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఎమ్మెల్యే వంశీ మోహన్ కలువగా స్పందించిన అయన 10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ ఆర్థిక సాయాన్ని వీరవల్లీ సొసైటీ బ్యాంకు వద్ద వైయస్సార్ సిపి గ్రామ కమిటీ నాయకులు షేక్ సికందర్ అర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి గ్రామ కన్వీనర్ గూడవల్లి రత్నసుధాకర్ , జిల్లా కార్యదర్శి కోడేబోయన బాబీ, అత్మూరి బాలాజీ , పిఏసిఎస్ అధ్యక్షురాలు అల్లాడి థెరిస్సా , ఎంపీటీసీ దూసరి నిర్మల , గండి చిన్నారావు , మోర్ల అంజనేయలు ,చాంద్ర బుజ్జి ,నక్కా నాగేంద్రం , ఉప్పాల రామారావు , బ్యాంకు సిబ్బంది కాళీదాసు , అనంద్ , రామరావు తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగులో సంక్రాంతి వేడుకలు




నెల్లూరు,ప్రజాపాలన ప్రతినిధి : తెలుగు ప్రేక్షకుల ఆనందాన్ని రెట్టింపు చేసేందుకు, వైవిధ్య భరిత కార్యక్రమాలను అందిస్తున్న ప్రముఖ తెలుగు ఎంటర్టైన్మెంట్ ఛానెల్ జీ తెలుగు సంక్రాంతి పండుగకు తెలుగు రాష్ట్రాలను దాటి కేరళకు వెళ్లింది. 'ఫుడ్ బౌల్ ఆఫ్ సౌత్', 'గాడ్స్ ఓన్ కంట్రీ'గా ప్రఖ్యాతి చెందిన కేరళ సౌందర్యాన్ని తెలుగు ప్రేక్షకులకు చూపించనుంది. కేరళలో జీ కుటుంబ సభ్యులు చేసుకుంటున్న సంక్రాంతి పండుగ వేడుకలను తనదైన శైలిలో ప్రియమైన అభిమానుల ముందుకు తేనుంది జీ తెలుగు. 13, 14వ తేదీల్లో రెండు విభాగాలుగా ఈ వేడుకను సుమ కనగాల నడిపిస్తారు. 14వ తేదీన ప్రసారమయ్యే రెండో భాగం 'బంగార్రాజు' టీంతో అనగా సూపర్ స్టార్లు నాగార్జున, నాగ చైతన్య, కృతి శెట్టితో సహా పలువురు నటులు కనిపించనున్నారు. 'బంగార్రాజుతో సంక్రాంతి సంబరాలు' జనవరి 14 ఉదయం 9 గంటలకు ప్రారంభమై మూడు గంటల పాటు ప్రేక్షకులు వినోదాన్ని పంచి పెడుతుంది.

## ఏపీలో భారీగా పెరిగిన కరోనా కేసులు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాప్తి జరుగుతున్నట్లు వైద్యులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు రాష్ట్రంలో కరోనా కేసులు పెరిగిపోతున్న వేళ.. రాత్రి కర్ఫ్యూ అమలు చేస్తామన్న ప్రభుత్వం వెంటనే వెనక్కు తగ్గింది. 24 గంటల వ్యవధిలోనే కర్ఫ్యూ నిబంధనల జీవోను రెండుసార్లు మార్చింది. తొలుత మంగళవారం నుంచే కర్ఫ్యూ అమల్లోకి వస్తుందని మంగళవారం ఉదయం జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్న సర్కారు.. సాయంత్రానికి నిర్ణయం మార్చుకుంది. సంక్రాంతి పండగ నేపథ్యంలో ప్రజల ప్రయాణాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించింది. సంక్రాంతి తర్వాత 18వ తేదీ నుంచి 31వ తేదీ వరకూ రాత్రి 11 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకూ కర్ఫ్యూ అమలు చేస్తున్నట్టు పేర్కొంది.

## ప్రజాస్వామ్యంపై స్పృహ ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

దినోత్సవంగా జరుపుకుంటాం. 'స్వాతంత్ర్య అమృత్ మహోత్సవంలో ఆయన జయంతి మరింత స్ఫూర్తిదాయకంగా మారింది. ఈ సంవత్సరం మనం అరబిందో జీ 150వ జయంతి, ఈ సంవత్సరం మహాకవి సుబ్రమణ్య భారతి జీ 100వ వర్ధంతి జరుపుకుంటున్నాము. ఈ ఋషులిద్దరికీ పుదుచ్చేరితో ప్రత్యేక సంబంధం ఉంది. వారిద్దరూ ఒకరి సాహిత్య, ఆధ్యాత్మిక ప్రయాణంలో మరొకరు భాగస్వాములు అని ప్రధాని మోడీ కొనియాడారు.యువతకు ఆ సామర్థ్యం ఉంది, పాత మూస పద్ధతుల భారాన్ని మోయని సామర్థ్యం ఉంది. వాటిని ఎలా కదిలించాలో అతనికి తెలుసు. భారత యువత తనను తాను అభివృద్ధి చేసుకోగలడు. సమాజం, కొత్త సవాళ్లు, కొత్త డిమాండ్ల ప్రకారం, కొత్త వాటిని సృష్టించగలదు. ఈ రోజు భారతదేశం డిజిటల్ చెల్లింపుల పరంగా ప్రపంచంలో చాలా ముందుకు వెళ్లడం భారతదేశ యువత బలం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యునికార్న్ పర్యావరణ వ్యవస్థలో భారతీయ యువత ఒక శక్తిగా ఎదుగుతోంది. భారతదేశం నేడు 50 వేలకు పైగా స్టార్టప్ల బలమైన పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది. ఇది నవ భారత మంత్రం. ప్రతి ఒకరు కలిసి పని చేస్తే.. అభివృద్ధి సాధ్యమని ప్రధాని మోడీ అన్నారు. ప్రస్తుత సమాజంలో కొడుకులు, కూతుళ్లు సమానమని మేం నమ్ముతున్నామన్న ప్రధాని.. ఈ ఆలోచనతో ఆడపిల్లల అభ్యున్నతి కోసం ప్రభుత్వం వివాహ వయస్సును 21 ఏళ్లకు పెంచాలని నిర్ణయించిందన్నారు. కూతుళ్లు కూడా తమకు నచ్చిన వృత్తిని ఎంచుకోవచ్చన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో యోధులకు పోరాటం చేశారని, అయితే, వారికి కృషికి తగిన గుర్తింపు రాలేదు. ఇలాంటి వ్యక్తుల గురించి మన యువత ఎంత ఎక్కువగా రాస్తే, పరిశోధన చేస్తే దేశంలోని రాబోయే తరాలలో అంత అవగాహన పెరుగుతుందన్నారు.

## ఆనందయ్యపై ఆయుష్ శాఖ సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

కరోనా, ఒమైక్రాన్ పేరుతో అనుమతి లేని మందులను వాడొద్దని రాములు సూచించారు."కృష్ణపట్నం కరోనా మందు.." కొవిడ్ రోగుల పాలిట దివ్వఔషధం! కరోనా రాని వారికి కూడా వైరస్ సోకుకుండా అడ్డుకునే బ్రహ్మాస్త్రం! కరోనా సెకండ్వేవ్ కుదిపేస్తున్న వేళ ఆనందయ్య మందుపై చర్చ జరిగింది. ఈ మందుపై చాలా మందిలో ఏదో తెలియని ఆశ. రాష్ట్రంలో కరోనా కేసులు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఆస్పత్రుల్లో చికిత్స కూడా దుర్లభంగా మారింది. ఆక్సిజన్ అందక అనేకమంది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇదే సమయంలో నెల్లూరు జిల్లాలో ఇస్తున్న 'కృష్ణపట్నం ఆయుర్వేద మందు' కరోనాకు బాగా పనిచేస్తోందనే ప్రచారం జరిగింది. దీంతో వేల సంఖ్యలో ఆనందయ్య మందు కోసం జనం తరలివచ్చారు. అయితే శాస్త్రీయంగా రుజువు కాలేదని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీని నిలుపుదల చేసింది.

## ప్రైవేట్ ట్రావెల్స్పై సర్కార్ కొరడా..

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనల ప్రకారం లేకపోయినా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్ని నాని ఆదేశించడంతో ఏపీ రవాణా శాఖకమిషనర్ పి.ఎస్.ర్. ఆంజనేయులు నేతృత్వలో దాడులు చేస్తున్నారు. సంక్రాంతి నేపథ్యంలో ప్రైవేటు బస్సులు ఏవైనా కంప్లైంట్లు ఇవ్వదలచిన వారు 9154294722 కు సమాచారం ఇవ్వాలన్న రవాణాశాఖ సూచించింది. ప్రధానంగా ప్రయివేట్ వాహనాలు స్టేజీ క్యారియర్లుగా నడపటం సరైన పత్రాలు లేని వాహనాలపై అధికారులు దాడులు చేసి కేసు నమోదు చేస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు నిబంధనలు అతిక్రమించకుండా మోటార్ వాహనాల చట్టాలకు లోబడి వాహనాలను నడపాలని రవాణాశాఖ అధికారలు పేర్కొన్నారు.

## ఓమిక్రాన్, డెల్టా వైరస్కు కోవాక్సిన్ బూస్టర్ డోస్తో చెక్..

(మొదటి పేజీ తరువాయి)

అదే సమయంలో, అంతకుముందు జనవరి 5 న, ఆరోగ్య కార్యకర్తలు, ఫ్రంట్లైన్ కార్మికులు, 60 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి ఇచ్చే కోవిడ్ -19 వ్యాక్సిన్ ముందు జాగ్రత్త మోతాదు మొదటి రెండు డోస్ల మాదిరిగానే ఉంటుందని ప్రభుత్వం తెలిపింది.ఆరోగ్య కార్యకర్తలు, ఫ్రంట్లైన్ ఉద్యోగులు, 60 ఏళ్లు పైబడిన వారికి, ఇతర వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఇచ్చే కోవిడ్ వ్యాక్సిన్లో ముందు జాగ్రత్త మోతాదు అదే వ్యాక్సిన్ అని నీతి ఆయోగ్ సభ్యుడు (ఆరోగ్యం) వీకే పాల్ తెలిపారు. ముందుగా వారికి. కోవిషీల్డ్ మొదటి రెండు డోస్లు తీసుకున్న వారికి కోవిషీల్డ్ వ్యాక్సిన్, కొవాక్సిన్ తీసుకున్న వారికి కోవాక్సిన్ను అందజేస్తామని చెప్పారు. వ్యాక్సిన్ల మిశ్రమానికి సంబంధించిన కొత్త సమాచారం, సైన్స్, డేటాను కూడా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

## శ్రమదానం ద్వారా, స్వామి వివేకానంద ఎడల తమ భక్తిని చాటిన,తెలుగు యువత

**- వివేకానందుని స్ఫూర్తితో శ్రమదానం, నేటి యువతకు ఆదర్శం**

**- తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మి మహేష్ ఆధ్వర్యంలో శ్రమదానం**



పర్చూరు (ఒంగోలు) : స్వామి వివేకానంద జయంతి వేడుకలను పురస్కరించుకుని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆశయా సాధనకు అనుగుణంగా, తెలుగు యువత ఆధ్వర్యంలో, రోడ్ల మరమ్మతులు చేపట్టి యువతకు ఆదర్శంగా నిలిచారు .తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమ్మి మహేష్ ఆధ్వర్యంలో అధ్వానంగా ఉన్న, వలపర్ల కోనంకి రోడ్డులో గుంతలను పూడ్చి, రోడ్డు మరమ్మతులు చేపట్టారు.అందరూ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పిస్తూ ఉంటే, పర్చూరు నియోజక వర్గంలో తెలుగు యువత శ్రమదానం ద్వారా, స్వామి వివేకానంద ఎడల తమ భక్తిని చాటి, నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు.

## ఎపి జెన్ కో లో ఏఏ ఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డ్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్

విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఏడు నెలలుగా జెన్ కో లో ఖాళీగా ఉన్న ఏఏ ఓ పోస్టులను రిజర్వేషన్ల వారీగా భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డ్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్,ఏఐటియుసి సంయుక్తంగా యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సంస్థ అభివృద్ధికి అకౌంట్స్ డివిజన్ ఎన్నోఏళ్ళుగా కృషి చేస్తుందన్నారు.పోస్టుల భర్తీలో ఎస్ సి ల రిజర్వేషన్లు వర్తించేలా చూడాలన్నారు,ఎస్ సి ఎస్ టి ఉద్యోగుల కు ప్రమోషన్లలో అన్యాయం జరుగకుండా చూడాలన్నారు, అకౌంట్స్ డివిజన్ వారికి,సంస్థలో పనిచేస్తున్న ఎస్ సి ఎస్ టి ఉద్యోగులకు సర్వీస్ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలెక్ట్రిసిటీ బోర్డ్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోరారు.

## మా జీవనాధారం పోకుండా చూడాలయ్యా.. ఎమ్మెల్యేకు ఎడ్లబండ్ల యజమానుల వినతి




చీరాల(ఒంగోలు) : జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, వేటపాలెం ఎడ్లబండ్ల యజమానులు,బుధవారం ఉదయం చీరాల పట్టణంలోని ఆర్అండ్బి గెస్ట్హౌస్ నందు, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తిని కలిసి,వినతిపత్రం అందజేశారు. వేటపాలెం మండలంలో సుమారు 110 కుటుంబాలు ఎడ్లబండ్ల మీద జీవనాధారంగా జీవిస్తున్నాయనీ,చీరాల ప్రాంతంలో అపారమైన ఇసుక నిల్వలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఇసుక రీచ్ అనుమతులు లేని కారణంగా యడ్లబండ్లు యజమానులు జీవనాధారం కోల్పోయి,ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎడ్లబండ్ల ను ఇసుక రవాణాకు మినహాయించిన నిర్ణయాన్ని చీరాల నియోజకవర్గంలో అమలు చేయడానికి,పెద్ద మనసు చేసుకుని ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, ఇసుక రవాణాకు ఎడ్లబండ్లను మినహాయించడం గత సంవత్స రం ఎమ్మెల్యే బలరాం మాకు జీవనాధారాన్ని కల్పించారని,అయితే, చీరాల నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న విషయమై ప్రస్తుతం ప్రభుత్వ అధికారులు ఎడ్లబండ్ల యజమానులను అదుపులోకి తీసుకొని ఫెనాల్టీలు విధించడం ద్వారా,మాపై ఆదాయానికి మించి భారం పడటంతో,అప్పులపాలు అవుతున్నామనీ వారు ఎమ్మెల్యే బలరాం వద్ద వాపోయారు. ఇసుక అక్రమరవాణాకు సంబంధించి ఎడ్లబండ్లు యజమానులలో ఎవరైనా అక్రమంగా రవాణా చేస్తుంటే, సదరు విషయాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చి, ఇసుక అక్రమ రవాణా ను అడ్డుకోవడంలో ప్రభుత్వఅధికారులకు మా వంతు సహకారాన్ని అందించడానికి ఎడ్లబండ్ల యజమానుల సంఘం కృషిచేస్తుందని, సంఘం నాయకులు ఎమ్మెల్యే కి తెలిపారు. వేటపాలెం మండల పరిధిలోని పోలీస్, రెవెన్యూ అధికారులతో సమస్యను చర్చించి, మాకు జీవనాధారం కల్పించవలసిందిగా ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ, వీలైనంత త్వరగా సంబంధిత అధికారులతో మరియు ఎడ్లబండ్ల యజమానులతో సంయుక్త సమావేశం నిర్వహించి మంచి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యేని కలిసినవారిలో ఎడ్లబండ్ల యజమానులు కుంభావీరయ్య, ఆతినవెంకట్రావు, అక్కలకృష్ణారెడ్డి, తమ్మినేని నవీన్ కుమార్, భూపతి వెంకట్రావు, చింతా బాబురావు, బట్టు పెద్ద మస్తాన్, ఓరుగంటిరెడ్డి యువజనసంఘం నాయకులు దుడ్ల రాజేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని నిరసన



అమలాపురం : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు వైకాపా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని నిరసన తెలుపుతూ ముమ్మిడివరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి గారు మరియు స్థానిక మాజీ శాసనసభ్యులు దాట్ల బుచ్చిబాబు గారు పాల్గొన్నారు.స్థానిక మండల పార్టీ కార్యాలయం నుండి తహసీల్దారు కార్యాలయం వరకు పాదయాత్రగా నిరసన తెలిపడం జరిగింది.ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రజలు వారానికి ఒకసారి వినోదం కోసం చూసే సినిమా టికెట్ రేట్ల మీద శ్రద్ధ ప్రతి రోజు పేదవారు రెండు పూటలా కడుపునింపుకోవడాని అవసరమైన నిత్యావసర ధరల మీద లేకపోవడం విడ్డూరంగా వుందని అన్నారు.అయిదు రూపాయలకే పేదల కడుపు నింపే అన్నా కేంటీన్ లను తొలగించి పేదవారి కడుపు మీద కొట్టారని హరీష్ దుయ్యబట్టారు.పేదవారు కూడా సంక్రాంతి పండుగను పిండివంటలతో ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతోనే తెలుగుదేశం పార్టీ హయాంలో నారా చంద్రబాబునాయుడు పండుగకు సంక్రాంతి కానుక ఇచ్చేవారని కాని నేడు జగన్ హయాంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటటంతో సంక్రాంతి పండుగకు పేదవారు దూరంగా ఉండే పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు.ఇప్పటికైనా జగన్ రెడ్డి గారు కళ్ళు తెరచి పేదవారికి అందుబాటులో ఉండేలా నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నానని లేని పక్షంలో నిరసన కార్యక్రమం కాస్తా ఉద్యమ స్థాయికి చేరుకుంటుందని హెచ్చరించారు.అనంతరం స్థానిక తహసీల్దారు గారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెల్లి వివేకానంద గారు,చెల్లి అశోక్ గారు,గంగ సూర్యనారాయణ గారు,తాడి నరసింహారావు గారు,నాగిడి నాగేశ్వరరావు గారు,గుత్తుల సాయి గారు,గొలకోటి దొరబాబు గారు,టేకుమూడి లక్ష్మణరావు గారు,దొమ్మేటి రమణకుమార్ గారు,అర్ధాని శ్రీనివాస్ గారు,వాడ్రేవు వీరబాబు గారు,బుద్దాకా నారాయణరావు గారు,దాసరి జగదీశ్వరి గారు,దివి మహాలక్ష్మి గారు,బొక్కా రుక్మిణి గారు,మెండి కమల గారు,వాసంశెట్టి అమ్మాజీ గారు పాల్గొన్నారు.

## జి.వి.ఆర్ సేవలు అద్వితీయం



భీమవరం, జనవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : మాజీ మునిసిపల్ చైర్మన్, శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తండ్రి గ్రంధి వెంకటేశ్వరరావు (జివిఆర్) ప్రజా నాయకులని పలువురు ప్రముఖులు జీవిఅర్ ను కొనియాడారు. బుధవారం జివిఆర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళు లర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన జివిఆర్ వ్యాపారపరంగా, రాజకీయంగా సామ్రాజ్యం స్థాపించారని, ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్ గా ఆయన పట్టణానికి చేసిన సేవలు అద్వితీయమని వారు కొనియాడారు. అనంతరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాసును పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జి.వి.ఆర్ కు నివాళులర్పించిన వారిలో తణుకు నియోజవర్గానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త వంకా రవీంద్రనాథ్, రిటైర్డ్ జడ్జి నెల్సన్, బిజెపి రాష్ట్ర నాయకులు పురిఘళ్ళ రఘురాం, పలువురు రైతులతో పాటు నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు ఉన్నారు.

## హిందూ దేవాలయాలు సెక్యులర్ కేంద్రాలు కాదు



భీమవరం, జనవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : హిందూ దేవాలయాలు సెక్యులర్ కేంద్రాలు కాదని అవి ధార్మిక విశ్వాసకేంద్రాలు అని విశ్వహిందూపరిషత్ ప్రాంత కార్యదక్షులు వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. శ్రీశైల క్షేత్ర ఆలయ దుకాణాలను అన్యమతస్తులకు కేటాయించరాదని రాష్ట్ర వ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈఆందోళనలో భాగంగా స్థానిక ప్రకాశం సెంటర్లో ధర్నా నిర్వహించారు. భారత్ మాతాకీ జై, వందేమాతరం, హిందూ దేవాలయాలలో హిందువులే ఉద్యోగం చేయాలి, హిందూ దేవాలయాల దుకాణాలలో హిందువులే ఉండాలని నినాదాలు చేస్తూ పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దకు ర్యాలీగా చేరుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. భారత రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ కు హిందూ దేవాలయంలో జరుగుతున్న అన్యమతస్తుల వ్యవహారంపై లేఖలు రాసి స్థానిక తహసిల్దార్ కు విశ్వహిందూ పరిషత్ బృందం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ప్రాంత కార్యదక్షులు వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, ప్రాంత విశేష సంపర్క ప్రముఖ ఉద్ధరాజు వేణుగోపాల్ రాజు మాట్లాడారు. శ్రీశైల క్షేత్ర ఆలయ దుకాణాలపై గతంలో సుప్రీంకోర్టు తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని దాన్ని పున పరిశీలన చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో భారత సాంస్కృతిక పరిషత్ ప్రాంత కార్యదర్శి డాక్టర్ చెట్లపల్లి జగన్మోహన్, ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమవేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి గరికముక్కు సుబ్బయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అల్లూరి సాయిదుర్గరాజు, అడ్డాడ స్వాతిదేవి తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ఇండియా రీజియన్ చైర్మన్‌గా ఖలీఫాతుల్లా భాషా

## సామాజిక సేవలు ప్రశంసనీయం: ఒంగోలు ఎం.పి.మాగుంట



ఒంగోలు : పార్టీలకతీతంగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా రీజియన్ చైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా బాషా సామాజిక సేవలు ప్రశంసనీయమని, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసు లురెడ్డి, ఖలీఫాతుల్లా భాషాను అభినందించారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గ్లోబల్ పీస్ సమ్మిట్ సెమినార్, ఎన్టీఆర్ ఆడిటోరియంలో,హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇం డియా రీజియన్ చైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా బాషా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ హాజీ షైక్ మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, టొబాకో బోర్డ్ చైర్మన్ యడ్లపాటి రఘునాథ్ బాబు, లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్, లేబర్ బోర్డ్ చైర్మన్ వల్లూరు జయ ప్రకాష్ నారాయణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆఫ్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు సూదులగుంట శివరామకృష్ణప్రసాద్, ఒంగోలు డిప్యూటీమేయర్ వేమూరి సూర్యనారాయణ, బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ షేక్ న్యామతుల్లా బాషా, జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్.రియాజ్ మరియు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అన్నిరాష్ట్రాల ప్రతినిధులు మరియు ఒంగోలు నగరములో ఉన్న 5 లయన్స్ క్లబ్స్ అధ్యక్షులు, జేసిఐ అధ్యక్షులు, రోటరీక్లబ్ అధ్యక్షు లు, పట్టణములో ఉన్న నగో ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భముగా మాగుంట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించి న మానవ హక్కుల గురించి అందరూ తెలుసుకోవాలని కోరారు.హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున 10 కుట్టుమెషిన్లను, ఎంపీ మాగుంట చేతుల మీదుగా నిరుపేదలకు అందించారు. టొబాకో బోర్డ్ చైర్మన్ యడ్లపాటి రఘునాథ్‌బాబు మాట్లాడుతూ, మన రాష్ట్రంలో దిశ చట్టాన్ని అమలుచేయాలని కోరారు.వచ్చిన ప్రతినిధులకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున చిరుసత్కారం చేయటం జరిగింది.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఈపూరుపాలెం ఎస్.ఐ.ప్రతిభ

**- రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించిన ఎస్.ఐ.సుబ్బారావు**

**- అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్**



చీరాల(ఒంగోలు) : అతి తక్కువ కాలంలోనే, విధి నిర్వహణలో, అటు అధికారులు, ఇటు ప్రజల మన్ననలు పొందిన, ఈపూరుపాలెం(చీరాల రూరల్) ఎస్.ఐ.సుబ్బారావు, రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో, విశేష ప్రతిభ కనబరిచి, విధి నిర్వహణలోనే కాదు.. క్రీడల్లోనూ పతకాలు సాధించగలనని నిరూపించుకున్నారు.ఈ నెల 8, 9 తేదీల్లో గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 40వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రకాశంజిల్లా పోలీస్ శాఖకు చెందిన అధికారులు మరియు సిబ్బంది వివిధ విభాగాలలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి, పలుపతకాలు కైవసం చేసు కున్న పోలీసులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, సర్టిఫికెట్స్ మరియు మెడల్స్‌ను, ఎస్పీ చేతులమీదగా అందచేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ, సిబ్బందిలో ఉన్న క్రీడా కౌశల్యాన్ని గుర్తించి, తద్వారా వారిలో పోటీతత్వాన్ని సహకారాన్ని పెంపొందిస్తామని,క్రీడలలో వారికి ప్రోత్సాహంఅందిస్తూ, అన్నివిధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ సిబ్బంది మంచి ఆరోగ్యంతో ఉండాలని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని, క్రమంతప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్‌వంటివి చేయాలని, శారీరక ఫిట్‌నెస్‌కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈపూరుపాలెం ఎస్సై యస్.సుబ్బారావు 200మీటర్ల , 4.100మి రిలే పరుగులో, రెండు బ్రాంజ్‌మెడల్స్ సాధించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీహరి రెడ్డి , శ్రీకాంత్ నాయక్, హరిబాబు, జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ ప్రెసిడెంట్ శంకర్, సెక్రటరి హజీరా బేగం మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానం చేసిన ఎమ్మెల్యే మంతెన



ఉండి, జనవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని ఉండి నియోజకవర్గ తెలుగుయువత ఆధ్వర్యంలో ఉండి గ్రామంలోని 4 వవార్డ్ నందు నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో శాసనసభ్యులు మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ స్కూల్ ప్రాంగణం బురదమయం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో డెంగ్యూ బారిన పడుతున్నారని అన్నారు. స్థానిక యువతతో కలిసి ఆయన అంగన్వాడీ స్కూల్ నందు పేరుకుపోయిన చెత్తను తొలగించి శ్రమదానం చేశారు. స్కూలు ప్రాంగణాన్ని శానిటేషన్ చేసి, మొక్కలు నాటారు. అనంతరం శాసనసభ్యులు అంగన్వాడి విద్యార్థులతో కలిసి భోజనంచేశారు. వార్డులో పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు, గ్రామ పంచాయతీ 4వ వార్డ్ సభ్యుడు చెన్నంశెట్టి హరినాయుడును అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొత్తూరి వెంకటేశ్వరరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు జి.వి సత్యనారాయణ, ఎన్.ఆర్.పి గ్రామ పార్టీ అధ్యక్షుడు కిన్నెర వెంకన్న, నరసాపురం పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మీసాల రవికుమార్, అధికార ప్రతినిధి చేబ్రోలు అజయ్ గౌడ్, నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సాలా మల్లేశ్వరావు,ఆకివీడు మండల తెలుగు యువత అధ్యక్షుడు నంబూరి వర్మ, కూన సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యుగపురుషుడు స్వామి వివేకానంద



భీమవరం, జనవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : స్వామి వివేకానంద యుగపురుషుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని పట్టణంలో సామాజిక సమరసతా వేదిక, హిందూ చైతన్యవేదిక, ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదికలు సంయుక్తంగా వివేకానంద జయంతి వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి హిందూ బంధువులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మట్టపర్తి మురలీకృష్ణ మాట్లాడారు. యుగపురుషుడు స్వామి వివేకానంద చేసిన గొప్పకార్యాలను ఆయన వివరించారు. ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గరికిముక్కు సుబ్బయ్య, హిందూ చైతన్యవేదిక నాయకులు రావూరి అనంత్ ,మజ్జి మహేష్, గొంతెన శ్రీనివాస్, శ్రీకాంత్, నున్న అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జీవితం ఆదర్శనీయం



చీరాల(ఒంగోలు) : స్వామి వివేకానంద జీవితం ఆదర్శనీయమని,ఆయన సూక్తులు ఆచరణీయమని, చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా, విగ్రహానికి రోటరీ సభ్యులైన, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావుతో కలిసి,పూలమాలలు వేసి నివాళులర్పించారు.తదుపరి కోటయ్య అనాధ వృద్ధాశ్రమములోని 20 మంది అనాధబాలురకు అల్పాహారం, వివేకానంద బుక్స్, బిస్కెట్ ప్యాకెట్స్, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్,సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, ప్రముఖ సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్, పి.డి.సి.సి.బ్యాంక్‌మేనేజర్ వాసుదేవసింగ్, జి.వై.ప్రసాద్,మామిడాల శ్రీనివాసరావు, వివేకానంద సేవాసమితి అధ్యక్షులు సర్విశెట్టి సుబ్బ రామయ్య, రోటరీ సభ్యులు, పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్



చీరాల(ఒంగోలు) : శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రూపొందించిన, నూతన సంవత్సర క్యాలెండర్‌ను, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగమల్లేశ్వర రావు, రోటరీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు దోగుపర్తి వెంకటసురేష్, సెక్రటరీ పోలుదాసు రామకృష్ణ, ప్రముఖ సీనియర్‌న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్, జి.వై.ప్రసాద్, మామిడాల.శ్రీనివాసరావు, పి.డి.సి.సి.బ్యాంక్‌మేనేజర్ వాసుదేవసింగ్, శ్రీరామకృష్ణ సేవాసమితి సభ్యులు, వివేకానందసేవా సమితి అధ్యక్షులు సర్విశెట్టి.సుబ్బరామయ్య, రోటరీ సభ్యులు, పాల్గొన్నారు.

## గల్లా అశోక్.. హీరో...చిత్రం పోస్టర్ ఆవిష్కరణ



నరసరావుపేట.ప్రజాపాలన :మహీరో చిత్రం పోస్టర్ను ది టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ... మహేష్ బాబు యువశక్తి ఆధ్వర్యంలో లో పోస్టర్ను ఆవిష్కరించారు. స్థానిక సత్తెనపల్లి రోడ్ లోని విజయ్ కుమార్ కళ్యాణ మండపంలో మంగళవారం టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ మహేష్ బాబు యువసేన అధ్యక్షులు ఫా రూఖ్ బాబు, అభిమానుల సమక్షంలో వాల్పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ మనవడు గుంటూరు పార్లమెంటు సభ్యులు గల్లా జయదేవ్ కుమారుడు గల్లా అశోక్ హీరోగా పరిచయం చేస్తూ మొదటి చిత్రం హీరో పేరుతో ఈనెల 16న విడుదల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కి సూపర్ స్టార్ కృష్ణ సీనియర్ అభిమాని జాలాది రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న బాజీ, కోటేశ్వరరావు, కరీముల్లా, అన్నపరెడ్డి తిరుపతిరావు, షేక్ జాఫర్, రవికుమార్, గోపికృష్ణ, జగదీష్, బెల్లంకొండ మణికంఠ, హుస్సేన్, వెంకట్రావు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన


సంపాదకీయం

గురువారం 13, జనవరి 2022

# నిరంకుశత్వంపై నిరసన జ్వాల

పౌరహక్కులను అణిచేసి, ప్రభువులకు స్తోత్రపాఠాలు చేయాలని నూరిపోసే దేశంలో... పాలకుల విగ్రహాలను ప్రజలు తగలబెట్టడం విస్మయకరమే. కజకస్తాన్‌లో ఈ నూతన సంవత్సరారంభంలో చెలరేగిన నిరసన అతి పెద్ద రాజకీయ సంక్షోభమనేది అందుకే! ఈ చమురు సంపన్న దేశంలో ఎల్పీజీ ఇంధన ధరలు రెట్టింపు కావడంపై జనవరి 2న ప్రజాగ్రహం పెల్లుబికింది. పదేళ్ళ క్రితం ప్రాణాలర్పించిన కార్మేడ్ల సంస్మరణను అంతకు ముందు డిసెంబర్‌లో పోలీసులు అడ్డుకున్నారు. వీటన్నిటితో జనంలో మొదలైన అలజడి చినికిచినికి గాలివానై, ఆర్థిక కేంద్రమైన అల్మాటీ సహా ఆ దేశంలోని నగరాలన్నిటికీ విస్తరించింది. పోలీసు కాల్పులకు దారి తీసింది. నిరసనకారులకూ, పోలీసులకూ మధ్య తీవ్ర ఘర్షణల్లో 160 మందికి పైగా మరణిస్తే, ఆరేడు వేల మందిని అదుపులోకి తీసుకోవాల్సి వచ్చింది. ఈ సంక్షోభ వేళ సాయపడాల్సిందిగా రష్యా ప్రాబల్యంలోని 'సమష్టి భద్రతా ఒప్పంద సంస్థ' (సీఎస్టీఓ)ను కజక్ అధ్యక్షుడు కసిమ్ జొమార్ట్ తొకయేవ్ కోరడం, అదే అదనుగా జనవరి 6న రష్యా 2500 మంది బలగాన్ని పంపడం చర్చనీయాంశమైంది. మధ్య ఆసియా దేశం కజక్‌లో ప్రజాందోళనకు తక్షణ కారణం ఇంధన ధరలైతే కావచ్చు గాక, కానీ అదొక్కటే కారణం కాదు. ఆ దేశ సంపదలో 55 శాతం కేవలం 162 మంది సంపన్నులదేనని తాజా లెక్క. ఆర్థికాభివృద్ధి అద్భుతమైనా, సామాన్యుడి సగటు వేతనం నెలకు 100 డాలర్ల లోపే! ఈ సామాజిక ఆర్థిక అసమానత, పెచ్చుమీరిన అవినీతిపై ప్రజల్లో గూడుకట్టుకున్న ఆక్రోశం ఇలా బహిర్గతమైంది. పాలనలో మార్పు కోరుతున్నారని స్పష్టమైంది. ప్రజాగ్రహ జ్వాల ప్రభువులు అదుపు చేయలేనిదిగా మారింది. తొకయేవ్ ఇంధన ధరలపై వెనక్కితగ్గారు. మంత్రివర్గాన్ని రద్దు చేశారు. గతంలో దేశాధ్యక్షుడిగా 28 ఏళ్ళ పాటు ఏలిన నూర్‌సుల్తాన్ నజర్‌బయేవ్‌ను దేశ భద్రతా మండలి ఛైర్మన్ హోదా నుంచి తప్పించారు. అయినా నిరసనలు ఆగట్లేదు. సోవియట్ యూనియన్ నుంచి విడివడి, 1991లో స్వతంత్ర రిపబ్లిక్‌గా అవతరించినప్పటి నుంచి మూడు దశాబ్దాల్లో కజకస్తాన్ కనివిని ఎరుగని ఘటనలివి. నిజానికి, మధ్య ఆసియాలోని రిపబ్లిక్స్ అన్నింటిలోకీ కజక్ సంపన్నమైనది, స్థిరమైనది. ప్రపంచ యురేనియమ్ నిల్వల్లో 40 శాతానికి పైగా ఆ దేశంలోనే ఉన్నాయి. సహజవాయు నిల్వల విషయంలో ప్రపంచంలోని 15 అగ్రదేశాల్లో ఇది ఒకటి. స్వతంత్ర దేశమైన నాటి నుంచి కజక్ నిరంకుశ ప్రభువుల గుప్పెట్లో ఉంటూ వచ్చింది. 2019లో నజర్‌బయేవ్ అధ్యక్షుడిగా వైదొలగినా, తాను ఏరికోరి ఎంచుకున్న తొకయేవ్‌ను ఆ పీఠంపై కూర్చోబెట్టారు. ప్రభుత్వంపై పట్టు కొనసాగించారు. రాజధాని నూర్‌సుల్తాన్ ఆయన పేరిట వచ్చిందే! దేశమంతటా ఆయన విగ్రహాలే! తక్కువ వేతనాలు, దీనమైన పని పరిస్థితులతో కొన్నేళ్ళుగా శ్రామికులలో, స్థానిక తెగల్లో అలజడి పెరుగుతూ వచ్చింది. తొకయేవ్‌తో పరిస్థితులు మారతాయనుకుంటే, నజర్‌బయేవ్ తెర వెనుక నుంచి ఆడించారు. కరోనాతో ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం పరిస్థితిని దిగజార్చాయి. చివరకు ఆగ్రహంతో జనం విగ్రహాలు తగలబెట్టారు. నిరసనకారులను 'విదేశీ శిక్షణ పొందిన తీవ్రవాదులు' అని ఆరోపిస్తూ, సీఎస్టీఓ సాయం కోరారు కజక్ అధ్యక్షుడు. నిజానికి, అమెరికా ప్రాబల్యం కనిపించే అంతర్ ప్రభుత్వ సైనిక కూటమి 'నాటో' లాగానే రష్యా కనుసన్నల్లోని మరో భద్రతా కూటమి 'సీఎస్టీఓ'. సోవియట్ పతనం తర్వాత, 'స్వతంత్ర దేశాల కామన్వెల్త్' (సీఐఎస్)లోని కొన్ని సభ్యదేశాలు కలసి చేసుకున్న పరస్పర భద్రతా ఒప్పందం అది. వార్సా ఒప్పందానికి బదులుగా ఉద్దేశించిన ఇది 1994లో అమలులోకి వచ్చింది. 2002లో 'సీఎస్టీఓ' అయింది. 'అందరి కోసం ఒక్కరు. ఒక్కరి కోసం అందరు' అనే ఈ కూటమిలో ప్రస్తుతం రష్యా, తజికిస్తాన్, కిర్గిజ్‌స్తాన్, ఆర్మేనియా, బెలారుస్, కజక్‌స్తాన్‌లు ఆరూ సభ్యదేశాలు. కొన్నేళ్ళుగా సీఎస్టీఓ పెద్ద క్రియాశీలంగా లేదు. కానీ, ఈసారి కజక్ సైనిక సాయం కోరీ కోరగానే సీఎస్టీఓ పక్షాన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చొరవ తీసుకోవడం గమనార్హం. రష్యాకు దాని లెక్క దానికి ఉంది. దాదాపు 7500 కి.మీకు పైగా సరిహద్దును పంచుకుంటున్న పొరుగుదేశం కజకస్తాన్‌లో రాజకీయ అస్థిరత్వమంటే రష్యాకు పెద్ద తలనొప్పి. దాని వల్ల అతి జాతీయవాదులు, విప్లవ ఇస్లామిక్ శక్తులు ప్రబలుతారని మాస్కో భయం. దానివల్ల కజక్‌లో దాదాపు 19 శాతం జనాభా ఉన్న రష్యన్ జాతీయులకు భద్రతకు ముప్పు. నిరసనల్ని అణచివేస్తే ఆ తలనొప్పి ఉండదు. పైపెచ్చు, కజక్ పాలకులు తనకు ఋణపడి ఉంటారన్నది రష్యా ఆశ. అలాగే, రష్యా, చైనా, టర్కీల మధ్య దీర్ఘకాలిక సమతూకపు విదేశాంగ విధానాన్ని కజకస్తాన్ మార్చుకొని, తనకు మంచి మిత్రపక్షమవుతుందని ఆలోచన. కర్తవ్యం ముగిసిన వెంటనే కజక్‌లో బలగాలను ఉపసంహరిస్తామని రష్యా అంటోంది. కానీ, ఒకసారి ఇంట్లోకి రష్యన్లను అనుమతిస్తే వారిని సాగనంపడం చాలా కష్టమని సమీప చరిత్ర చెబుతోందని అమెరికా సందేహాల సన్నాయి వినిపిస్తోంది. మరోపక్క కజకస్తాన్‌కు మరో పెద్ద పొరుగుదేశమైన చైనా పరిస్థితులను ఆసక్తిగా గమనిస్తోంది. మధ్య ఆసియాలో ప్రాబల్యం కోసం రష్యాతో పోటీపడుతున్న చైనాకు ఎంతైనా ఈ పరిణామాలన్నీ కీలకం మరి! ఈ ఏడాది రిపబ్లిక్ డే అతిథిగా మన దేశానికి రానున్న కజక్ అధినేత ఏం చేస్తారో చూడాలి. బలప్రయోగంతో అంతర్గత సమస్యలు సమసిపోవనీ, ప్రజల్ని భాగస్వాముల్ని చేసే పరిష్కారమే మేలనీ ప్రత్యేకించి చెప్పాలా?

# రాష్ట్ర ప్రభుత్వానికి షుగర్ పాలసీ ఉందా ?




ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కదిలి సమగ్ర చక్కెర విధానాన్ని రూపొందించాలి. మూతబడిన ఫ్యాక్టరీలను తెరిపించాలి. రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించడానికి వీలుగా నిధులు కేటాయించి ఫ్యాక్టరీలను ఆదుకోవాలి. నూతన వంగడాలను ప్రవేశపెట్టడం, రైతులకు అదనపు ప్రోత్సాహకాలను ప్రకటించడం... ప్రభుత్వ విధానంలో భాగం కావాలి. రాష్ట్రంలో సహకార స్ఫూర్తితో ఏర్పడ్డ 29 కో-ఆపరేటివ్ చక్కెర ఫ్యాక్టరీలలో నేడు ఏకంగా 24 మూతబడ్డాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా చెరుకు రైతులు, కార్మికులు రోడ్ల మీద పడాల్సిన దుస్థితి ఏర్పడింది. వీటిలో ప్రభుత్వ కో-ఆపరేటివ్ రంగంలో ఉన్నది గోవాడ చక్కెర ఫాక్టరీ మాత్రమే. ఒకవైపున రైతులకు, కార్మికులకు గత ఏడాది చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారు. క్రషింగ్ ద్వారా వచ్చిన పంచదార, మొలాసిస్ నిల్వలను అమ్ముకొని వచ్చిన నిధులను దారి మళ్లించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని చెరుకు రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు. వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను ఆదుకుంటానని రైతులకు, అండగా నిలుస్తానని కార్మికులకు హామీనిచ్చారు. అధికారం లోకి వచ్చాక రాష్ట్రంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలన్నింటికి అధ్యయనం చేయడానికి ఒక కమిటీని నియమించి ఆ నివేదికలైతే తెప్పించుకున్నారు. ఇది జరిగి రెండు సంవత్సరాలు గడుస్తున్నా షుగర్ ఫ్యాక్టరీలను ఆదుకునేందుకు వీసమెత్తు పని కూడా జరగలేదు. చెరుకు రైతులు తమ భార్యల పుస్తెలను సైతం తాకట్టుపెట్టి, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల నుండి అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఫ్యాక్టరీలకు చెరకు సరఫరా చేశారు. నేటికీ రైతులకు బకాయిలు చెల్లించకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమాజానికి తీపిని అందిస్తున్న రైతుల జీవితాల్లో విషాదాలు అలుముకున్నాయి. చెరుకు పంటపై ఎక్కువగా కౌలు రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. ఇటీవల తాండవ షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికులు బకాయిలు చెల్లించాలని ఆందోళన బాటపట్టారు. తుని మండలం సుభద్రయ్య పేటకు చెందిన కౌలు రైతు రాపేటి అర్జునరావు ఇంక రాష్ట్ర ప్రభుత్వం చెరుకు బకాయిలు చెల్లించదనే భయంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలన్న మనోవేదనతో గుండెపోటుకు గురై కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు. ఇది అన్ని వార్తపత్రికల్లో ప్రధాన వార్తగా వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం కనీసంగా స్పందించలేదు. ఇదేనా రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ? విశాఖ జిల్లాలో 4 షుగర్ ఫ్యాక్టరీలు వున్నాయి. తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ ఇదివరకే మూతబడింది. ఈ ఏడాది ఏటికొప్పాక, తాండవ షుగర్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. ఈ ఏడాది 48,177 ఎకరాల్లో చెరకు సాగైంది. ఇందులో 20 వేల ఎకరాలు గోవాడ పరిధిలో వుండగా, ఏటికొప్పాక, తాండవ పరిధుల్లో మూడు వేల ఎకరాలు వుంది. మొత్తంగా 23 వేల ఎకరాల చెరుకును ఫ్యాక్టరీలకు సరఫరా చేసేందుకు రైతులు ఒప్పందం చేసుకోగా, మిగిలిన 25,177 ఎకరాల చెరకుతో బెల్లం తయారు చేస్తున్నారు. నేడు అర్ధాంతరంగా తాండవ, ఏటికొప్పాక ఫ్యాక్టరీలు మూతపడడంతో ఇక్కడ పండించిన పంటను గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి తరలించాలని రైతులకు ప్రభుత్వం హుకుం జారీ చేసింది. 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా చేయడమంటే రైతుకు ఎంత భారం? పోనీ, రవాణా ఛార్జీలు ప్రభుత్వం భరిస్తుందా అంటే సమాధానం చెప్పే నాథుడే ఫ్యాక్టరీల్లో కరువాయె. అంతదూరం రవాణా భారాన్ని తట్టుకోలేక దిక్కుతోచని స్థితిలో రైతులున్నారు. మన సహకార షుగర్ ఫ్యాక్టరీలకు రికార్డు స్థాయిల్లో క్రషింగ్ చేసిన ఘన చరిత్ర వుంది. ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ 1999-2000 సంవత్సరంలో 2.84 లక్షల టన్నుల చెరకును క్రషింగ్ చేసింది. తాండవ షుగర్ ఫ్యాక్టరీ పరిధి లోని రైతులకు రూ.8 కోట్ల 60 లక్షలు, కార్మికులకు 32 నెలల జీతాలు రూ.8 కోట్లు, ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీలో రైతులకు రూ.8 కోట్లు, కార్మికులకు 16 నెలల జీతాలు రూ.8 కోట్లు చెల్లించాల్సి వున్నా నేటికీ చెల్లించలేదు. ఒక్కొక్క ఫ్యాక్టరీకి రూ.1 కోటి 50 లక్షలు వెచ్చించి ఓవర్ ఆయిలింగ్ చేసి ఫ్యాక్టరీలను క్రషింగ్‌కు సిద్ధం చేయాలని రైతులు, కార్మికులు కోరుతున్నారు. రైతులు, కార్మికులు మొత్తుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోంది.

ప్రభుత్వ విధానాలతో ఫ్యాక్టరీలకు నష్టం

బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం డబ్ల్యు.టి.ఒ (వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్) నిబంధనలకు తలొగ్గి బ్రెజిల్, అమెరికా నుండి ఎక్కువగా చక్కెర దిగుమతి చేసుకుంటున్నది. మన దేశంలో కేజీ పంచదార ఉత్పత్తి చేయడానికి రూ. 32 ఖర్చు అవుతుంది. ఇతర దేశాలు, ప్రభుత్వాలు సబ్సిడీలు ఇవ్వడంతో కేజీకి రూ.28 కే అక్కడి నుండి వస్తోంది. తక్కువ ధర కావడంతో ఎక్కువ సరుకును దిగుమతి చేసుకొని దేశీయ చక్కెర పరిశ్రమలను దెబ్బతీస్తున్నది. ఒకవైపున ఆత్మ నిర్భర భారత్ అని నినదిస్తూ ఇంకోపక్క స్వదేశీ కో-ఆపరేటివ్‌లను దెబ్బతీస్తున్నది. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించడం లేదు. మన రాష్ట్రంలో నూతన వంగడాలు రావడంలేదు. ఇప్పుడు వాడుతున్న వంగడాలతో రికవరీ రేటు 7 నుండి 8 శాతం మాత్రమే వుంది. దీనివల్ల రైతుకు తక్కువ ధర వస్తుంది. పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లో మేలిమి రకాలైన వంగడాలను ఉపయోగించడం వల్ల రికవరీ రేటు 14 శాతం సాధిస్తున్నారు. దీనిని సరిచేసే ప్రయత్నం ప్రభుత్వాలు చేయకపోవడంతో చెరకు పంటపై ఆధారపడి జీవిస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు తూట్లు

ప్రముఖ వ్యవసాయ రంగ నిపుణులు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం చెరుకు మద్దతు ధర టన్నుకు రూ. 5 వేలు చెల్లించాలి. కాని కేంద్రం రూ.2,900 మాత్రమే ప్రకటించింది. ఇంకోపక్క కనీస రికవరీ రేటును 8.5 శాతం నుండి 10 శాతం వరకు పెంచివేసింది. మన రాష్ట్రంలో చెరకు రికవరీ రేటు 7 నుండి 8 శాతం మాత్రమే వుండడం వల్ల రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతున్నది. ఇతర రాష్ట్రాల్లో 14 శాతం వరకు రికవరీ రేటు వుండడం వల్ల ఆ రాష్ట్రాలకు మేలు జరుగుతున్నది. పంజాబ్, హర్యానా, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం చెరకుకు ఇచ్చే మద్దతు ధర కంటే అదనంగా రూ.400 నుండి రూ.600 వరకు ప్రోత్సాహక ధర ఇస్తూ షుగర్ ఫ్యాక్టరీలను కాపాడేందుకు కృషి చేస్తున్నాయి. కాని మన రాష్ట్ర ప్రభుత్వం దానికి భిన్నంగా షుగర్ ఫ్యాక్టరీలను మూసేస్తున్నది.

పోరాటాలతో సాధించుకుందాం

రైతులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 3 వ్యవసాయ నూతన చట్టాలపై ఏడాదిపాటు పోరాటం చేసి వాటిని తిప్పికొట్టిన చరిత్ర భారత రైతాంగానికి వుంది. అదే బాటలో రాష్ట్రంలో ఉన్న చెరకు రైతులు, ఫ్యాక్టరీల్లో పని చేస్తున్న కార్మికులు ఒకే మాట మీద నిలబడి పోరాడాలి. ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగా ఏర్పడిన కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను రక్షించుకునేందుకు రైతులు, కార్మికులు నడుం బిగించాలి. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కదిలి సమగ్ర చక్కెర విధానాన్ని రూపొందించాలి. మూతబడిన ఫ్యాక్టరీలను తెరిపించాలి. రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించడానికి వీలుగా నిధులు కేటాయించి ఫ్యాక్టరీలను ఆదుకోవాలి. నూతన వంగడాలను ప్రవేశపెట్టడం, రైతులకు అదనపు ప్రోత్సాహకాలను ప్రకటించడం ప్రభుత్వ విధానంలో భాగం కావాలి. ఈ విధానాలు అమలు లోకి వచ్చేదాకా రైతులు, కార్మికులు సమైక్యంగా పోరాటాలు సాగించాలి.

# నవభారత్‌కు స్ఫూర్తిప్రదాత

ఆధునిక యుగపు గొప్ప ఆధ్యాత్మికవేత్త, మార్గదర్శకుడు, మానవతావాది, తత్వవేత్త, సంఘసంస్కర్త, సమాజ సేవకుడు, దార్శనికుడు స్వామి వివేకానంద. యువతలో ఆత్మన్యూనతా భావాలు, నిరాశా నిస్పృహలను పారద్రోలి యువశక్తికి నిత్యం ప్రేరణ కలిగించే మహనీయుడుగా ఆయన ప్రపంచ దేశాల మన్ననలను పొందారు. చిన్నతనంలో నరేంద్రనాథ్ దత్‌గా పిలువబడి రామకృష్ణ పరమహంస శిష్యరికంలో వేదాంత, యోగ తత్వ శాస్త్రాలలో పారంగతుడై, సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన ఆధ్యాత్మిక నాయకుడు స్వామి వివేకానంద.

వివేకానందుడు గొప్ప తాత్వికుడు. ఆయన ముఖ్య బోధనల ప్రకారం అద్వైత వేదాంతం తత్వశాస్త్రంలోనే కాకుండా, సామాజికంగా, రాజకీయంగా కూడా ఉపయోగపడుతుంది. రామకృష్ణుడు నేర్పిన ముఖ్యమైన పాఠాలలో 'జీవుడే దేవుడు' అనేది అతని మంత్రంగా మారింది. 'దరిద్ర నారాయణ దేవోభవ', 'మూర? దేవో భవ' అని పేదవారిని, రోగులను నారాయణునితో పోల్చుతూ వారిని సేవించమని, మూరు?లకు అండగా నిలవమని, కుల, మత, వర్ణ, లింగ, జాతి, భాషా, ప్రాంతీయ భేదాలన్నింటినీ పటాపంచలు చేసి మనిషిని మనిషిగా చూడాలనే సంఘసంస్కర్త, సమాజ సేవకుడు వివేకానంద.

వివేకానందుడికి ఆకాశమంత ఎత్తున కీర్తిప్రతిష్ఠలను సంపాదించి పెట్టిన లక్షణమే చైతన్య నాయకత్వం. చచ్చుబడిపోయిన స్ఫూర్తితో జీవించడం మరణంతో సమానం. తన చేతుల్లో ఉండే సామర్థ్యాన్ని మనిషి వినియోగించుకోలేకపోవడం ఏకంగా అతడి నేరమే అవుతుంది. అవరోధాలను అవలీలగా అధిగమించగలిగే శక్తి ప్రతి మనిషిలోనూ ఉంటుంది. కానీ, అంతర్‌దృష్టి కోల్పోయినప్పుడు అతడు గుడ్డివాడై ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతాడు. ఫలితంగా నిస్తేజం, నిర్వీర్యం, నిరాసక్తత అతని నరనరాల్లో చేరుతాయి. అతడు అప్పుడు తనకు మాత్రమే కాక మొత్తం సమాజానికి సమస్యగా మారతాడు. ఇదెంత మాత్రమూ క్షేమకరం కాదు. కాబట్టి, సమస్యతో సతమతమవుతున్న ప్రతి మనిషి మనసును, హృదయాన్ని ప్రతిచోటా, అవసరమైన ప్రతి సందర్భంలో ఇతరులు ఉన్నతాశయాలతో శుభ్రపరచాలి. విలువైన జీవితం పట్ల ఆశాభావ దృక్పథాన్ని కలుగచేయాలి. అలా చేయడం అందరి కర్తవ్యంగా రూపొందించాలి. ఇదే వివేకానందుడి తత్వం.

స్వామి వివేకానంద నాయకత్వాన్ని ఆదర్శంగా స్వీకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన ప్రసంగాలలో యువతను ప్రోత్సహిస్తుంటారు. భారతీయ యువజనుల ప్రతిభా పాటవాలను వెలికితీయడానికి మోదీ ప్రభుత్వం నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్, టార్గెట్ ఒలంపిక్ పోడియం స్కీం(టాప్స్), నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ, నేషనల్ యూత్ ఫెస్టివల్, కల్చరల్ హెరిటేజ్ యూత్ లీడర్ షిప్ ప్రోగ్రాం, ఫిట్ ఇండియా మూవ్‌మెంట్, యువ- ప్రైమ్ మినిస్టర్



స్కీం ఫర్ మెంటరింగ్ యంగ్ ఆథర్స్ ఇలా అనేక కార్యక్రమాలు, పథకాలు అమలుపరుస్తోంది.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు స్వామి వివేకానంద ప్రేరణగా నిలిచారు. ఎంతో మంది వీరుల ప్రాణ త్యాగం ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవాలను జరుపుకుంటున్నాం. మరి ఈ తరుణంలో వివేకానందుడి నుంచి స్వీకరించిన స్ఫూర్తిని మనం ఏ మేరకు ఆచరణలో పెడుతున్నాం, మన జీవితాలకు ఎలాంటి విలువలను ఆపాదిస్తున్నాం అన్న అంశాలను క్షుణ్ణంగా విశ్లేషించుకోవలసిన సందర్భమిది.

## శవాలను పూడ్చే దగ్గర డబ్బులు వసూలు సిగ్గుచేటు

**బహుజన సమాజ్ పార్టీ నాయకులు బాబురావు**



నరసరావుపేట. ప్రజాపాలన :నరసరావుపేట క్రైస్తవుల సమాదుల తోటలో శవాల గుంతలు తీసి లిపూడ్చే దగ్గర %జూ% నాయకులు వేలకు వేలు దండుకోవడం దారుణం దీనిని బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ గుంటూరు జిల్లా నాయకులు బుదాల బాబు రావు తీవ్రంగా విమర్శించారు. బుధవారం నరసరావుపేట మున్సిపల్ కమీషన్ ని కలసి నరసరావుపేట లోని క్రైస్తవలి సమాదుల తోటలో అక్కడ పెత్తనం చేస్తున్న నాయకులు చనిపోయిన వ్యక్తి ని పూడ్చి పెట్టాలంటేలి ( లి10000.నుండి15000) వేల రూపాయలు వసూళ్లు చేస్తున్నారని ఇది చాలా దారుణం అని బాబూరావు అన్నారు. ఇటీవల కాలంలో చంద్రబాబు నాయుడు కాలనీ లోని వ్యక్తి చనిపోతే వారి వద్ద డబ్బులు లేకపోతే ఉదయం పది గంటల నుండి మధ్యానం మూడు గంటల వరకు లోపలికి అనుమతించలేదని దిక్కుతోచని దిక్కుతోచని స్థితిలో చందాదారులు వేసుకుని వారికి ఇచ్చారనిలి లిఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కమీషనర్ ని కోరగా వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూదాలబాబూరావు మాట్లాడుతూ మాకు అవకాశం ఇస్తే పేదలకు ఉచితం మేమే ఖననం చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో %దీూ% పట్టణ అద్యక్షులు జంగాల కిషోర్, జంగాల నెహేమ్యి, మండల అద్యక్షులు ప్రత్తిపాటి మరియదాసు, పట్టణ ఇన్చార్జ్ ఉదయగిరి వెంకటస్వామి మరికొందరు పాల్గొన్నారు.

## పండుగకి ముందే ధాన్యం డబ్బు అందజేయాలి



నరసాపురం, జనవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : కౌలు రైతులకు ధాన్యం డబ్బులు ప్రొక్యూర్ మెంట్ జరిగిన వెంటనే ఇచ్చేలా తగుచర్యలు తీసుకోవాలని కౌలు రైతుల సంఘం డెల్టా జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు డిమాండ్ చేశారు. పండుగకు ముందే ధాన్యం డబ్బులు ఇవ్వాలని, సాగునీరు సక్రమంగా అందించాలని, పెంచిన ఎరువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా రైతుభరోసా కేంద్రాలలద్ద ఆంధోళనలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా మల్లవరం గ్రామంలోని రైతుభరోసా కేంద్రంవద్ద ధర్నా నిర్వహించామన్నారు. పండుగ పరిస్థితులు, సారవ పంట పెట్టుబడి, ధాళ్వా నాట్లు దృష్టిలో పెట్టుకుని ధాన్యం డబ్బులు వెంటనే విడుధలచేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. అనంతరం వి.ఎ.ఎ మహాలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు పిల్ల కామేశ్వరారవు, మల్లు చల్లారావు, చిటికెల పైడియ్య, దొంగ వెంకటేశ్వర్లు, పొలుమూరు జాషువా, పాలా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో నూతనంగా 06 కేసులు నమోదు: ఆర్‌డివో శ్రీనుకుమార్



గుడివాడ : గుడివాడ డివిజన్‌లో 06 కేసులు నమోదు అయినట్లు ఆర్‌డివో జి.శ్రీనుకుమార్ తెలిపారు. బుధవారం స్థానిక డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ గుడివాడ డివిజన్‌లో కరోనా 06 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. పామర్రు 01, గుడివాడటౌన్‌లో 04, ముదినేపల్లిలో 01 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.

## 2వ రోజు జాతీయ ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే దూలం



గుడివాడ : సంక్రాంతి పండుగ వేళ రైతుల్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రతియేడు జాతీయ ఒంగోలుజాతి ఎడ్ల బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్న మంత్రి కొడాలి నాని, అయన సోదరులు చిన్నిలను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ టు వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2వరోజు జాతీయ ఒంగోలుజాతి ఎడ్ల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే డిఎన్‌ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయ పండుగైన సంక్రాంతి రోజుల్లో యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ఇటువంటి కార్యక్రమాలు తోడ్పడతాయఅన్నారు. సంక్రాంతి సందర్భంగా సాంప్రదాయ కోడి పందాలు, ముగ్గులు పోటీలు, వాలీబాల్, క్రికెట్ పోటీలు, ఎడ్ల బల ప్రదర్శన పోటీలు మంచి సుహృత్భావ వాతావరణంలో జరుపుకోవడం చాలా సంతోషదాయకం అన్నారు. ప్రతిఒక్కరు కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా తగు జాగ్రత్తలతో జరుపుకోవాలన్నారు. మొదటి పోటీలో పాల్గొన్న వల్లభరావు పాలెం ఎడ్లజత యజమాని నిహాన్ చౌదరికి జ్ఞాపికను డిఎన్‌ఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా వెంకటరమణ (బాబ్జి), ఎన్టీఆర్ స్టేడియంకమిటీ ఉపాధ్యక్షులు పాలేటి చంటి, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైసీపీ నాయకులు పాలడుగు రాంప్రసాద్, దండమూడి శేషగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

# బొప్పిడి గ్రామాన్ని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అభివృద్ధి చేశారు

**మీ స్థాయిని మీరు దిగజార్చు కోవద్దు, అధికార పదవి ఎవరికి శాశ్వతం కాదు. బహిరంగ చర్చకు సిద్ధం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు అంబటి సోంబాబు**



చిలకలూరిపేట: (ప్రజాపాలన) ఎమ్మెల్యే విడదల రజిని మా నియోజకవర్గానికి దేవుడిచ్చిన వరం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన చిలకలూరిపేట వైసిపి ఎంపీపీ వ్యాఖ్యలపై చిలకలూరిపేట మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు అంబటి సోంబాబు స్పందిస్తూ, విడదల రజినికి రాజకీయ భిక్ష పెట్టిందే ప్రత్తిపాటి పుల్లారావు అని, అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిపోయినా బొప్పుడి గ్రామంలో ఎక్కడ ఒక అభివృద్ధి కార్యక్రమం చేయలేదని ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగినవి అని ఆయన అన్నారు. పుల్లారావు వ్యక్తిత్వం ఏమిటో చిలకలూరిపేట ఎంపీపీగా నీకు బాగా తెలుసు ఆయన గురించి మాట్లాడే స్థాయి నీది కాదు. మన స్వగ్రామం బొప్పుడి గ్రామాన్ని తీసుకు0దా0. ముస్లిం మహిళలకు దుల్హన్ పథకం క్రింద 50 వేల రూపాయలు డబ్బులు ఇవ్వడం జరిగింది. అలాగే చంద్రన్న బీమా కింద 15 మంది వరకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయలు డబ్బులు ఇవ్వడం జరిగింది. 5 నుంచి 6 వరకు రెండు లక్షల రూపాయల వరకు చెల్లించాం. మీ పార్టీ పెట్టిన వైయస్సార్ పెళ్లి కానుక కింద బొప్పుడి గ్రామంలో ఒక్కరికంటే ఒకరికన్నా డబ్బులు ఇచ్చారా...?? అలానే వైయస్సార్ భీమా పథకం అన్నారు. ఆ పథకం కింద ఒక్కరన్నా లబ్ధి పొందారా...? పైగా భీమా చేసే ఉద్యోగుల్ని తీసి పడేశారు, వారి స్థానంలో సచివాలయ ఉద్యోగులు పెట్టారని తెలిపారు. మీరు ఏమి చేశారు అని చెప్పుకోవ డానికి జరిగిన అభివృద్ధి మొత్తం తెలుగుదేశం పార్టీలో జరిగినవే.మా హయాంలో మేము అధికారం కోల్పోయి నాటికి కోటి 14 లక్షల రూపాయలతో చెక్ డాం మంజూరు అయితే దానికి ఇంతవరకు అతీగతీ లేదన్నారు.ఒక్క బొప్పుడి గ్రామంలోనే ముస్లిం సోదరుల ఓట్లు 1500 ఓట్లు ఉన్నాయి అలాంటి ముస్లిం సోదరులకు షాదీఖానా కూడా లేకపోతే మేమే గ్రామంలోని స్థల దాత మస్తానయ్య దగ్గర 24 సెంట్ల స్థలాన్ని ఉచితంగా ఇప్పించి 25 లక్షల రూపాయలు మంజూరు చేయించి షాదీఖానా కట్టించడం జరిగిందని పేర్కొన్నారు. మీకు చేతనైతే ఇప్పుడు ఆ షాదీఖానా కి రంగులు అయినా వేయించండి. అంతే కానీ పనికిమాలిన మాటలు మాట్లాడి, మీ స్థాయిని మీరు దిగజార్చు కోవద్దు, అధికారం పదవి ఎవరికి శాశ్వతం కాదు ఇవాళ నువ్వు ఉండొచ్చు రేపు మేము రావొచ్చు అంతే కానీ ఆ పదవికి న్యాయం చేసి పేరు తెచ్చుకోండి అంతేకానీ మనం ప్రేలాపనలు మాట్లాడితే, ప్రజలు మనల్ని విశ్వసించరు. ప్రత్తిపాటి పుల్లారావు ఏనాడైనా హత్యా రాజకీయాలను ప్రోత్సహించాడా...? 2009లో ప్రత్తిపాటి పుల్లారావు శాసనసభ్యుడిగా ఎన్నికైన తరువాత ఆనాడు లిఫ్ట్ సంబంధించిన నిధులు మంజూరు చేయించి పనులు చేయించిన మాట వాస్తవం కాదా...? ప్రత్తిపాటి పుల్లారావు గురించి చెప్పాలంటే ఒక రోజంతా పడుతుందని మాట్లాడావు ఆయన ఏనేరం చేశాడని మాట్లాడుతున్నావ్, నువ్వు ఏదో మనసు చంపుకొని మాట్లాడుతున్నావ్ కానీ ప్రత్తిపాటి పుల్లారావు గురించి నీకు తెలుసు ఆయన ఏనాడైనా హత్యా రాజకీయాలు చేశారా...? అలాంటివారు ఎవరైనా ఉన్నా మీ పార్టీలోనే ఉన్నారు. నీకున్న ఎంపీపి పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడుకో అంతే గాని పుల్లారావు మీదో, హత్య రాజకీయాలంటూ ఇష్టారీతిన మాట్లాడొద్దు నీకు భిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీనే. మీరు చేసిన అభివృద్ధి ఏమిటో మేము చేసిన అభివృద్ధి ఏమిటో బహిరంగ చర్చకు రండి మాట్లాడుకుందాం, అంటూ చిలకలూరిపేట ఎంపిపి, ప్రత్తిపాటి పుల్లారావు పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పందిస్తూ సవాల్ విసిరారు.

## పాఠశాల ప్రాంగణంలో తెదేపా నేతల శ్రమదానం



నరసాపురం, జనవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) : స్వామివివేకానంద జయంతి మరియు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు మన రాష్ట్రాన్ని మనమే బాగు చేసుకుందాం అనే నినాదంతో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ, తెలుగు యువత, మరియు టీఎన్ఎస్ఎఫ్ , ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని 31వ వార్డు చినమామిడిపల్లిలోని నిప్పులేటి హైమావతి బాబ్జి హైస్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేతలు, శ్రేణులు శ్రమదానంలో పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడిందని పాఠశాలలకు నిధుల లేమితో విద్యార్థులు అపరిశుభ్ర వాతావరణంలో అవస్థలు పడుతున్నారని పార్టీ అధినేత పిలుపుమేరకు తెలుగు యువత ఆధ్వర్యంలో ఈ శ్రమదాన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, తెదేపా పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తాడివాడ రమేష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు భూపతి బాబ్జి, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు బర్రె మురళి, ఉపాధ్యక్షుడు మావూరి ఆనంద్, తెదేపా నాయకులు గునిశెట్టి సత్యనారాయణ, కలిగినీడి కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు వాతాడి ఉమామహేశ్వరరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కొలచన పద్మ, పట్టణ ఎస్సీసెల్ అధ్యక్షుడు ముస్కుడి రవి, పట్టణ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు తిరుమాని హేమంత్ వర్మ, ఉల్లంపర్తి సత్యనారాయణ, గల్లా బాబ్జి, చెల్లుబోయిన వాసుబాబు, కడిమి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణలేని విద్యార్థినీ,విద్యార్థులకు నూతన వస్త్రాలను అందించిన జనసేన నేత బెల్లంకొండ అనిల్



నరసరావుపేట. ప్రజాపాలన : మండల కేంద్రమైన మాచవరంలో ప్రేమ నిలయంలో ఆదరణలేని 35 మందికి బెల్లంకొండ నారాయణ సహాయంతో అందజేసిన నూతన వస్త్రాలను బెల్లంకొండ అనిల్ బహూకరించారు.బుధవారం నెక్స్ట్ జనరేషన్ సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మాచవరంలో ప్రేమ నిలయం నందు విద్యార్థినీ,విద్యార్థులందరికీ నూతన వస్త్రాలను బెల్లంకొండ అనిల్ అందజేశారు.ఈ కార్యక్రమం ఎన్ జి యస్ సేవా సంస్థ ఉపాధ్యక్షులు కందుకూరి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బెల్లంకొండ అనిల్ మాట్లాడుతూ నిరంతరం తాము నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు బెల్లంకొండ నారాయణ గారి సహకారంతో ఆదరణలేని



పిల్లలందరికీ అందజేయడం జరిగిందని తమ సేవా కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉంటాయని తెలిపారు.అనంతరం డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ మాట్లాడుతూ ఆదరణలేని పిల్లలు దేవుడిచ్చిన బహుమానాలని అటువంటి విద్యార్థినీ విద్యార్థులందరికీ తమవంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పిల్లలందరూ ఆరోగ్య నియమ నిబంధనలు పాటిస్తూ చదువుపై దృష్టి సారించి విజయలక్ష్యాలను చేదించాలని అన్నారు.ఎన్ జి యస్ సేవ సంస్థ అధ్యక్షులు ఎన్.శివరామకృష్ణ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించామని భవిష్యత్ లో మరెన్నో కార్యక్రమాలతో ముందుకెళ్తామన్నారు.అనంతరం విద్యార్థినీ,విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎన్ ఆర్ టీ న్యూరో ల్యాబ్ నిర్వాహకులు యామర్తి సుబ్బారావు సహకరించారు.ఈ కార్యక్రమంలో వైఆర్ జికె సంస్థ ప్రతినిధులు వెన్నెల,ధమయంతి మరియు కీర్తి వాసు,డి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల సంఘం స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ



గుడివాడ : గుడివాడ డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం స్టిక్కర్ క్యాలెండర్‌ను బుధవారం స్థానిక ఆర్.డి.ఓ కార్యాలయం ఏఒ స్వామినాయుడు స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్.డి.వో కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్, గుడివాడ డివిజన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలాజీ, గుడివాడ డివిజన్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు చాట్ల అజయ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు గూడపాటి లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు లక్క ప్రగాఢ శ్రీనివాసరావు విఆర్వోలు నరేష్ ,డొక్కుమాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## యువత వివేకానంద అడుగు జాడలలో పయనించాలి: టిడిపి సీనియర్ నాయకుడు దింట్యాల



గుడివాడ : జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశంపార్టీ. తెలుగుయువత ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ముజాహిద్, నియోజకవర్గ అధ్యక్షులు గోవాడ శివ, పట్టణ అధ్యక్షులు నేరుసు కాశీ, రూరల్ అధ్యక్షుడు కర్రే వెంకటగిరి, నందివాడ మండల అధ్యక్షులు పి.దుర్గారావులతో కలసి టిడిపి సీనియర్ నాయకలు దింట్యాల రాంబాబు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆదేశాలు మేరకు స్వచ్ఛందా కార్యక్రమములు గవర్నమెంట్ హాస్పటల్ రోడ్డులోని గుంతలు పుడ్చడం యువత నిర్వహించడం జరిగిందన్నారు. యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన చైతన్య మూర్తి శ్రీ స్వామి వివేకానంద 159వ జయంతి నిర్వహించడం జరిగిందన్నారు. యువత అత్యున్నత లక్ష్యానికి జీవితాన్నంతా ధారపోయాలని సందేశాన్ని ఇచ్చిన సంస్కరణవాది, దేశ ప్రతిష్ఠను విశ్వ వ్యాప్తం చేసిన మహనీయుడు శ్రీ వివేకానందడని ఆయన మార్గం అందరికీ ఆదర్శం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు సింగవరపు ప్రభాకర్, షేక్ నాగూర్, దొండపాటి మహేష్, నియోజకవర్గ తెలుగు యువత నిర్వహణ కార్యదర్శి నున్న పృధ్వీతేజ్ పట్టణ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వేశపోగు సాగర్, ముుత గూడూరి సురేంద్ర, మనోహర్, ఆనంద్, చిన్న రాజు, రామయ్య, లవ్‌కుమార్, ప్రేమ్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన నడివీధి పోలేరమ్మ



కావలి జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలో పాతూరు లో నడివీధిలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర కార్యక్రమం 9వ తేదీ నుంచి కొనసాగుతుండగా బుధవారం ముగింపు కార్యక్రమం సందర్భంగా మహిళలు భక్తి ప్రపక్తులతో అమ్మవారికి సద్దినివేదిత కార్యక్రమం నిర్వహించారు. నడివీధిలో మహిళా భక్తులతో కిటకిటలాడిరది. పోలేరమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు ఈతముక్కల బాలమురళీరెడ్డి, చందు, జనిగర్ల మహేంద్ర యాదవ్, ఆధ్వర్యంలో జాతర జరగగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి జాతరకు సహాయ సహకారాలు అందించారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నాలుగురోజుల పాటు జరిగిన పోలేరమ్మ జాతర ఉత్సవాలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది ఎటువంటి అంటురోగాలు ప్రబలకుండా బ్లీచింగ్, కాలువలను శుభ్రంచేసే కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి ప్రసాద్ పటిష్టపోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు.

## స్థానిక గ్రంథాలయంలో స్వామి వివేకానందుని కి ఘన నివాళి



చిలకలూరిపేట:(ప్రజాపాలన)స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం వివేకానంద జయంతి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా పాఠకులతో 'డ్రగ్స్ హానికరమని, వాటిని ముట్టము' అని గ్రంథపాలకురాలు రమాదేవి ప్రతిజ్ఞ చేయించారు.నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతి పాఠకునికి ఆన్ లైన్లో సర్టిఫికెట్ అందజేశారు. తొలుత వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాటక రచయిత, బుల్లితెర నటుడు విడదల సాంబశివరావు, బిసి సంక్షేమ సంఘం నాయకులు నిడమానూరు సాంబశివరావు, ఉప్పాల భాస్కరావు, దార్ల బుజ్జిబాబు, గ్రంథాలయ అధికారిని కావురు రమాదేవి, సిబ్బంది నాగూర్ వలి, సరోజిని, మల్లికార్జునరావు, పాఠకులు పాల్గొన్నారు.

## బ్లెండర్స్ ప్రైడ్ 'మేడ్ ఆఫ్ ప్రైడ్' ఆలియా భట్




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : వైమరపించే ఒక కొత్త క్యాంపెయిన్ ఫిల్మ్, మేడ్ ఆఫ్ ప్రైడ్ తో బ్లెండర్స్ ప్రైడ్ ఆలియా భట్ ను బ్రాండుకు ఒక కొత్త ముఖరూపంగా ఆహ్వానించింది. ఈ ఫిల్మ్ ఆలియా యొక్క అలుపెరుగని, ఓటమిని అంగీకరించని వైఖరి, తనదైన స్వంత వ్యక్తిత్వాన్ని కలిగి ఉండటాన్ని సగర్వంగా ప్రదర్శిస్తుంది. విజయపథంలో ఎదురయ్యే సవాళ్ళకు, నిరంతరం తరచి చూస్తూండేందుకు ప్రతిరూపాలైన కళ్ళు మిరుమిట్లు గొలిపే లైట్లను ఎదుర్కొని, ఆమె సాటిలేకుండా, విజయాన్ని సాధించి నిలిచింది. బహుముఖప్రజ్ఞాశాలి అయిన ఈ నటి, తన పట్టుదల మరియు ప్రజ్ఞాపాటవాలతో బ్రాండ్ యొక్క సిద్ధాంతానికి నిజంగా ప్రతిబింబిస్తుంది. అది ఈ సాహసోపేతమైన, సాధికారకతను కలిగించే క్యాంపెయిన్ తో ఒక ఉత్కంఠభరితమైన మలుపు తీసుకుంది.

## కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : డిఎస్పీ విజయభాస్కరరావు



చిలకలూరిపేట :(ప్రజాపాలన)సంక్రాంతి నేపథ్యంలో కోడిపందేలు, పేకాట తదితర జూద క్రీడలు నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని నరసరావుపేట డిఎస్పీ విజయభాస్కరరావు హెచ్చరించారు. కోడి పందేల నిరోధానికి ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పందేల నిర్వాహకు లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నిర్వాహకులు, అనుమానితులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి నా, ప్రోత్సహించినా అలాంటివారిపై చర్యలు తప్పవన్నారు. కోడికత్తులు తయారీ, అమ్మకాలు తదితరాలపై పూర్తిగా దృష్టిపెట్టి సీజ్ చేయాలని పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఎక్కడైనా కోడిపందేలు, పేకాట తదితర జూద క్రీడలు నిర్వహి స్తున్నట్లు గుర్తిస్తే డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం తెలియజేసినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని డిఎస్పీ పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో సంప్రదాయంగా జరుపుకోవాలని సూచించారు. కొవిడ్ కేసులు పె రుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కొవిడ్ నిబంధనలు పాటించాలన్నారు.

## వీటుక్కె లామినేషన్ 2.0 తో మళ్లీ వచ్చిన అల్టిమా ప్రొటెక్టు




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్, తమిళనాడులలో ఏషియన్ పెయింట్స్ అల్టిమా ప్రొటెక్ కోనం 2020లో టీవీసీని ఎక్స్క్లూజివ్ గా ఆవిష్కరించిన తరువాత ఈ బ్రాండ్ సరికొత్త కమర్షియల్ తో వచ్చింది. భారతదేశం అభిమా నించే స్టాండప్ కామెడియన్లలో ఒకరైన అలెగ్జాండర్ బాబు ఇందులో ద్విపాత్రాభినయంతో అలరిస్తారు. ఈ నూతన ఫిల్మ్ లో, గతంలో అల్టిమా ప్రొటెక్ టీవీసీ నటించి, దాని విజయంలో భాగస్వాములైన భగవతి పెరుమాళ్ వంటి వారు కూడా నటించారు. వీక్షకులు ఇప్పుడు పూర్తిగా కొత్త అవతారంలో వారిని చూడవచ్చు. అల్టిమా ప్రొటెక్ వీటుక్కె లామినేషన్ అంటే, అల్టిమా ప్రొటెక్ ఇంటికి లామినేషన్ అందిస్తుంది అనే ప్రకటనతో ఈ ఫిల్మ్ ముగుస్తోందని ఈ నూతన టీవీ యాడ్ గురించి ఏషియన్ పెయింట్స్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ అమిత్ సింగ్లే తెలిపారు.

## జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి కి స్వామి వివేకానంద స్ఫూర్తి నేషనల్ అవార్డు

చిలకలూరిపేట:(ప్రజాపాలన)పట్టణ ములోని శ్రీ దత్త సాయి అన్నదాన




సమాజము, జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి కి నిన్న అనగా 11 వ తేది మంగళవారం నెల్లూరు టౌన్ హాల్ లో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో 12 వ తరీఖు స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని వివేకానంద స్ఫూర్తి నేషనల్ అవార్డు ను బహుకరించారూ.ఎన్నో ఆధ్యాత్మిక,సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ,మానవత్వం, ప్రేమతో,దాతల సహకారంతో అన్నదాన,సేవ కార్యక్రమంలు నిరవహిస్తూ పది మందికి ప్రేరణ కలిగిస్తూ మానవ సేవయే మాధవ సేవ అని అచరినీయా మార్గాన్నీ చూపిస్తున్న%బా%దుకు గాను అవార్డ్ ను బహుకరించారు,నెల్లూరు ట్రాఫిక్ డిఎస్పీ షైక్ అబ్దుల్ సుభాని ,కరోనా ఆయుర్వేద మందు కృష్ణపట్నం వైద్యులు ఆనందయ్య ,అసోసియేషన్ అధ్యక్ష్యులు మురళి మోహన్ రాజు,తదితర ప్రముఖులు చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు.బాలాజీ మాట్లాడుతూ వివేకానంద స్వామి పేరు మీద ఈ అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉన్నది అని,ప్రపంచ దేశాలలో భారత దేశ గొప్పతనమును చాటి, యువతలో స్ఫూర్తి ని నింపిన మహనీయుడు పేరు మీద పురస్కారం తీసుకువడం భగంవతుడి దయ అని అన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ఎండకడతాం: పసుపులేటి



కావలి జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి :వైకాపా వైఫల్యాలను ఎండకట్టడానికి భాజాపా రంగం సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర ఓబిసి మోర్చా భాజాపా ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్ తెలిపారు.బుధవారం పట్టణంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఓబిసి మోర్చా భారతీయ జనతాపార్టీ ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్, కావలి నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ నాయకులు యల్లారావు, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాయి మస్తానయ్య యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై విలేకరుల సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతి, మాఫియా, అక్రమాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫిబ్రవరి నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కావలి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన కావలి పట్టణంలో ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని ఆయన అన్నారు. 2024లో జరుగు ఎన్నికలలో రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ అధికారాన్ని చేజిక్కించుకోగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. కేంద్ర ప్రభుత్వం మోదీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తమవిగా చెప్పుకొంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రధానమంత్రి మోదీ ఫోటో తప్పనిసరిగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రాయి మస్తానయ్య యాదవ్ మాట్లాడుతూ అల్లూరు, దగదర్తి, మండలాల్లో భారతీయ జనతాపార్టీ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పటిష్టపరిచే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. గ్రామాలలో భారతీయ జనతాపార్టీ ప్రధాన మంత్రి మోదీ నాయకత్వానికి ప్రజలు జే కొడుతున్నారని ఆయన అన్నారు. కావలి ఏరియా భారతీయ జనతాపార్టీ నాయకులు ఆనెమడుగు మాజీ సర్పంచ్ ఎల్లారావు మాట్లాడుతూ కావలి రూరల్ను, పట్టణంలోను భారతీయ జనతాపార్టీని గల్లీస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు విస్తరించేందుకు శాయిశక్తుల కృషిచేస్తానని ఆయన అన్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో మరియు అల్లూరు నగర పంచాయితీ ఎన్నికలలో అభ్యర్దులను పోటీబరిలో దించేందుకు పక్కా ప్రణాళికతో తమ నేత పసుపులేటి సుధాకర్ సహకారంతో ముందుకు సాగనున్నామన్నారు. ఈవిలేకరుల సమావేశంలో బిజెపి కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ వెంటనే తెరవాలి: చదలవాడ



నరసరావుపేట: ప్రజాపాలన :అన్నా క్యాంటీన్ ను వెంటనే తెరిచి, పేదలకు ఆకలి తీర్చాలని నరసరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .బుధవారంనరసరావుపేట మార్కెట్ సెంటర్ లోని అన్నా క్యాంటీన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది.వివేకానంద జయంతి సందర్భంగా



అన్నా క్యాంటీన్ వద్ద శ్రమదానం చేసిన తెలుగు యువత నాయకులు,కార్యకర్తలు. అన్నా క్యాంటిన్ వద్ద అన్నదానం ఏర్పాటు చేసిన తెలుగు యువత నాయకులు.పేదలకు అన్నదానం ప్రారంభించిన నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-చార్జ్ డా.చదలవాడ అరవింద బాబు.అన్న క్యాంటీన్ లో భోజనం పెట్టడానికి వీల్లేదంటూ అడ్డుకున్న పోలీసులుబిపోలీసుల తీరు పట్ల టిడిపి నేతల ఆగ్రహంబిఇరువర్గాల మద్య వాగ్వివాదం, తోపులాటలు.బిక్యాంటిన్ బయటి అన్నదానం చేసిన డా??చదలవాడ,తెలుగు యువత నాయకులు.అన్న క్యాంటీన్ ను వెంటనే తెరవాలని టిడిపి నాయకులు,కార్యకర్తలు డిమాండ్. చేశారు.

## జర్నలిస్టులందరి ప్రేమాభిమానాలు మరువలేనివి



గుడివాడ : గుడివాడ డివిజనల్ పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో గుడివాడ డివిజినల్ పిఆర్ఓ గా పని చేసిన గౌ. కాశయ్య ఇటీవల పదోన్నతి పై కాకినాడ డి. పి ఆర్. ఓ. గా పదోన్నతి పొందిన ఆయనను నవ జనత ఎడిటర్ జి.శ్యాంబాబు, రీజనల్ రియల్ న్యూస్ ఎడిటర్ డి.కృష్ణ రావు ,వార్తా ప్రభ గుడివాడ స్టాఫ్ రిపోర్టర్ వీర్ల శ్రీనివాస్, యాదవ్, నవ జనత మచిలీపట్నం బ్యూరో ఇంచార్జ్ సువర్ణ బాబు పాల్గొని, పూల బొకే అందించి ,దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ కాశయ్య మాట్లాడుతూ గుడివాడ డివిజన్లో తాను పనిచేసిన ఐదు సంవత్సరాల్లో ఇక్కడ ఉన్న జర్నలిస్టులందరి ప్రేమాభిమానాలు మరువలేనివని, స్నేహపూరితమైన వాతావరణంలో గుడివాడ జర్నలిస్టులతో కలిసి పనిచేశానని ఆయన తెలిపారు. సన్మానించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నిబద్ధత గల నాయకుడు పుసులూరు లక్ష్మీనారాయణ



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి, జనవరి12:బాపులపాడు మండలంరంగన్న గూడెం లో జరిగిన ఎంపీటీసీ పుసులూరు లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలో ఈరోజు ఉదయం సామాజికవేత్త, తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు రంగన్న గూడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు తొలుత గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనం పొందారు, అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ హాల్ లో పుసులూరు లక్ష్మీనారాయణ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందించారు.ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మొవ్వ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ మాజీ సైనికుడిగా, సామాజిక వేత్త గా పుసులూరి లక్ష్మీనారాయణ కారోన టైంలో ఒకటి మరియు రెండు సార్లు కరోనా సమయాలలో గ్రామస్తులకు కూరగాయలు, కోడిగుడ్లు, మాస్కులు, శానిటైజర్ లు ఉచితంగా అందజేసి గ్రామస్తుల మన్ననలు పొందారని ప్రస్తుత వైసిపి ప్రతికూల పరిస్థితులలో కూడా గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమైక్యంగా కృషి చేసి ఎంపీటీసీ సభ్యుడిగా లక్ష్మీనారాయణను 427 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించడం అభినందనీయమని ఈ గెలుపులో కీలక భూమిక పోషించిన గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ను కార్యకర్తలు హర్షధ్వానాల మధ్య అభినందించారు. ఈ సమావేశంలో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేరు కొనియాడారు

## సర్వే ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడికి సత్కారం



నరసాపురం, జనవరి 12 (ప్రజాపాలన ప్రతినిధి) :సర్వే విభాగం డిప్యూటీ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస్ తాలూకా సర్వే ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా ఎంపిక కావడం పట్ల స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు. బుధవారం కార్యాలయంలో భోజన విరామ సమయంలో కె. శ్రీనివాసుకు పూలమాలలు వేసి ఏవో యస్.వి. సుబ్రమణ్యం, అధికారులు, సిబ్బంది శ్రీనివాసుకు పూలమాలలువేసి చిరు సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయ ఏవో మాట్లాడుతూ రెవెన్యూ సేవలతోపాటు సర్వే ఎంప్లాయిస్ ఉద్యోగుల సంక్షేమానికి కృషిచేసి మంచి పేరు తెచ్చుకావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కె.ఆర్.సి. తశీల్దార్ ఆర్.వి. కృష్ణారావు,డివిజన్ గణాంక అధికారి మణిలాల్, సీనియర్ అసిస్టెంట్లు పి.నాగప్రసాద్, జ్యోతి, దుర్గ, వరలక్ష్మి ,మూర్తి, చైతన్య, కోటేశ్వరరావు, భార్గవ్, డేవిడ్, సర్వే విభాగం రమణ, సిబ్బంది సత్యనారాయణ, నారాయణ, అంజిబాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి



చిలకలూరిపేట : (ప్రజాపాలన)భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నందు జరిగిన జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతికి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఇన్చార్జి రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రోగ్రాం కన్వీనర్ అన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని తద్వారా భవిష్యత్ తరాలకు మంచి ఆదర్శవంతంగా ఉంటుందని తెలియజేసినారు వివేకానంద గొప్ప ఫిలాసఫర్ మంచి వక్త ప్రపంచ దేశాల్లో భారతదేశ సంస్కృతిని చరిత్రను చాటిచెప్పిన మహనీయుడు అని ప్రతి ఒక్కరూ వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అన్నపరెడ్డి లక్ష్మణ్ పొత్తూరి బ్రహ్మానందం మండల మైనార్టీ మోర్చా అధ్యక్షులు పోతవరం సుభాని, ఎస్టి మోర్చా అధ్యక్షులు తుపాకుల వెంకటేశ్వరరావు,కార్యాలయం గుమ్మ బాలకృష్ణ, రాయుడు, యువ నాయకులు ఏబీవీపీ చైతన్య యూత్ విష్ణువర్ధన్, వరుణ్ ,సూర్య క్రియాశీల కార్యకర్త సల్మాన్, ముఖ్యులు ఘనంగా నివాళులు అర్పించారు.

## పేద బ్రాహ్మణుడికి పదివేలు ఆర్థిక సహాయం: అమరా బృందం

కావలి జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి : ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ



సభ్యులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్తా రూరల్ ఆర్యవైశ్య సంఘం పరిధిలోని కావలి డివిజన్ అధ్యక్షులు ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీరామ్ మనోహర్ బాబు , వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మాజీఫ్లోర్ లీడర్ కనమర్లపూడి వెంకట నారాయణ.ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ తిరివిది ప్రసాద్ . మామిడి రామకృష్ణ ఆధ్వర్యంలో పేరేచర్ల కోటేశ్వరరావు అనబడే పేద బ్రాహ్మణునికి బుధవారం ఆర్థిక సహాయం పదివేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిదెళ్ల కిషోర్ గుప్తా. మరియు గుర్రం వెంకటేశ్వర్లు జీవీ.ఓరుగంటి రామకృష్ణ. టంగుటూరి రవికుమార్. కంచర్ల కల్యాణ్ చక్రవర్తి .నేరెళ్ల ఉదయ్ కుమార్, వాకా టి మాల్యాద్రి.అయ్యప్ప స్వామి దేవస్థానం ధర్మకర్త, దుగ్గిశెట్టి నవీన్ కుమారులు పాల్గొన్నారు.

## ప్రాధమిక పాఠశాలలను ,ఉన్నత పాఠశాలలో కలపడం అన్యాయం: ఎస్.మల్లి

కావలి జనవరి 12 ప్రజాపాలన ప్రతినిధి :ప్రాథమిక పాఠశాలలను ,ఉ




న్నత పాఠశాల లో కలపడం అన్యాయమని దళిత సంఘర్షణ సమితి జిల్లా కన్వీనర్ ఎస్ మల్లి తెలిపారు.. బుధవారం పట్టణంలోని జర్నలిస్టు క్లబ్ లో ఆయన మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలన్నీ బాగు పడుతున్న క్రమంలో పిడుగులాంటి వార్త వల్ల దళిత గిరిజన విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 250 మీటర్ల దూరంలో ఉన్న అన్ని ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలో కలుపుతామని చెప్పడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు.ఎందుకంటే గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలు కొనరిల్లుతున్న క్రమంలో ప్రభుత్వ పథకం నాడు నేడు ద్వారా పాఠశాల అభివృద్ధి చెందుతుంటే తల్లి తండ్రులు పిల్లలను జిల్లా పరిషత్ పాఠశాలలకు తీసుకురావడం అంటే కూలి పనులు పోగొట్టుకొని చిన్నబిడ్డల చదువుల కోసం వారి సమయాన్ని వెచ్చించడమే కాకుండా ఆటోల్లో పిల్లలను తరలించడానికి నెలకు మూడువేల రూపాయిలు ఆర్థికభారమై కూర్చొంటుందని తెలిపారు. ఇలా కలపడం వలన పిల్లలు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం ప్రాదమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలలో కలిపే ప్రక్రియ విరమించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జలదంకి మాల్యాద్రి, వాసు, లక్ష్మయ్య, రత్నం, పాల్గొన్నారు.

# దళితుల ఓట్లే కీలకం..

న్యూఢిల్లీ, జనవరి 12, :ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో దేశంలో రాజకీయ వాతావరణం మారింది. కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ఎన్నికలు వాయిదా పడతాయని కొందరు భావించారు. కానీ, కేంద్ర ఎన్నికల సంఘం ఆ పని చేయలేదు. సకాలంలో ఎన్నికలు జరపటానికే మొగ్గు చూపుతూ శనివారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 10 నుంచి మార్చి 7 మధ్య పలు దశలలో పోలింగ్ జరుగుతుంది. మార్చి పదవ తేదీన ఫలితాల వెల్లడితో ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియ పరిసమాప్తమవుతుంది. ఎలక్షన్ జరిగే ఐదు రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్, పంజాబ్ బీజేపీ, కాంగ్రెస్‌కు చాలా కీలకం. ఇక, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ చిన్న రాష్ట్రాలే అయినా..వాటికి ఇప్పుడు అధిక రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. ఇటీవలి, గోవా, మణిపూర్ పరిణామాలు ఈ ఎన్నికలపై ఆసక్తి రేపుతున్నాయి. ఐదు రాష్ట్రాలకు కలిపి మొత్తం 690 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. పద్దెనిమిది కోట్ల 34 లక్షల మంది తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. అంటే దాదాపు ఐదవ వంతు దేశ ప్రజల పొలిటికల్ మూడ్ ఈ ఎన్నికల ద్వారా తెలిసే అవకాశం ఉంది.ఐదు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతున్న వేళ మనం కొన్ని ఆసక్తికరమైన అంశాలను గమనించవచ్చు. ఉత్తరప్రదేశ్, పంజాబ్ ఎన్నికలకు జాతీయ ప్రాధాన్యం ఏర్పడంది.రెండు ప్రధాన జాతీయ పార్టీలు చెరో చోట అధికారంలో ఉండటం అందుకు ఒక కారణం. అధికారం నిలబెట్టుకునేందుకు ఇరు పార్టీలు శతవిధాలా ప్రయత్నిస్తాయి. ఈ రెండు జాతీయ పార్టీల లోక్‌సభ స్థానాలలో ఐదో వంతు సీట్లు ఈ రాష్ట్రాలలోనే ఉన్నాయి.2019 సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ సాధించిన 52 సీట్లలో 8 పంజాబ్ నుంచే వచ్చాయి. అలాగే బీజేపీ గెలిచిన 301 లోక్‌సభ సీట్లలో 62 యూపీ నుంచి వచ్చాయి. కాబట్టి, జాతీయ రాజకీయాలను మరింత ప్రభావితం చేయాలంటే పంజాబ్‌లో అధికారం నిలబెట్టకోవటం కాంగ్రెస్ కు చాలా కీలకం. అలాగే దేశ రాజకీయాలపై బీజేపీ పట్టు కొనసాగాలంటే యూపీలో గెలిచి తీరాల్సిందే. ఐతే, ఈ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్, బీజేపీలు ప్రధాన ప్రత్యర్థులు కావు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ మాదరి పోటీ ఈ ఎన్నికల్లో వీటి మధ్య లేదు. పంజాబ్, యూపీలో ఈ రెండు పార్టీలు ప్రధాన శక్తులుగా ముఖాముఖి తలపడటం లేదు.కానీ, పంజాబ్, యూపీలో ఇప్పుడు ప్రతిపక్ష పార్టీల ఊపు కనిపిస్తోంది. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ సభలకు జనం పోటెత్తటవే అందుకు ఉదాహరణ. సీఎం యోగి సభలకు ధీటుగా అఖిలేష్ సభలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. అలాగే పంజాబ్‌లో అధికార కాంగ్రెస్ కన్నా ఆమ్ ఆద్మీ పార్టీ గురించే జనం ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. మొదట్లో ఈ రెండు రాష్ట్రాలలో అధికార పార్టీదే పై చేయి అనిపించింది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితిలో కొంత మార్పు వచ్చింది.నిజానికి పంజాబ్‌లో బీజేపీకి పెద్దగా ఉనికి లేదు. అలాగే యూపీలో ఇప్పుడు కాంగ్రెస్ పరిస్థితి కూడా అలాగే ఉంది. కాబట్టి ఈ రెండు జాతీయ పార్టీలది ఇక్కడ మనుగడ కోసం పోరాటం. నిన్న మొన్నటి వరకు పంజాబ్‌లో శిరోమణి ఆకాళీదల్‌తో కలిసి బీజేపీ ఎన్నికలకు వెళ్లింది. కానీ, సాగు చట్టాలతో సిక్కులు , బీజేపీ మధ్య పూడ్చలేనిఅగాథం ఏర్పడింది. అందుకే ఈసారి బీజేపీ -అకాలీదళ్ కలిసి పోటీ చేయటం కష్టమే.ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే సీఎం యోగి ఆదిత్యనాథ్.. మోడీ వారసుడిగా ఆవిర్భవిస్తారు. ఇటీవల కొన్ని నెలలుగా ఆయన తనదైన మార్క్ ప్రచారంతో రాష్ట్ర ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. సిసలైన హిందూ నేతగా ఎదుగుతున్నారు. పార్టీలోని ఇతర ముఖ్యమంత్రులకు భిన్నంగా ఆదిత్యనాథ్ ఇప్పటికే మోడీ నీడకు దూరంగా వచ్చేశారు. మరోవైపు, కాంగ్రెస్ రాష్ట్ర ఇంఛార్జ్ ప్రియాంక గాంధీ వనితీరు ఏమిటో ఈ ఎన్నికల ద్వారా తెలిసిపోతుంది.ప్రాంతీయ పార్టీల విషయానికి వస్తే ఓ బలమైన ఓబీసీ సామాజిక వర్గానికి సమాజ్ వాదీ పార్టీ ప్రతినిధి. పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్ వైనార్టీ రాజకీయాలు చేస్తోంది. ఈ రెండు పార్టీలు ఇప్పుడు సంక్షోభం ఎదుర్కొంటున్నాయి. ఇన్నాళ్లుగా వారు అనుసరిస్తున్న సాంప్రదాయ వ్యూహాలకు కాలం చెల్లటమే వాటి వతనానికి ఒక కారణం. అవినీతితో నిండిన వారసత్వ రాజకీయాలను ప్రజలు అంగీకరించే పరిస్థితి ఇప్పుడు లేదు. ఇది మరో కారణం.ఇక, దళితుల గురించి ప్రస్తావించకుండా యూపీ రాజకీయలపై చర్చ ఉండదు. దేశంలో దళిత రాజకీయాలకు యూపీ కేంద్ర స్థానంగా ఉంటూ వస్తోంది. కానీ ఇప్పుడు వారి వరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. కొద్ది రోజుల క్రితం వరకు రాష్ట్రంలో దళిత రాజకీయాలను విపరీతంగా ప్రభావితం చేసిన బహుజన సమాజ్ పార్టీ ఇప్పుడు బలహీనపడింది. గతంలో పలు పర్యాయాలు అధికారం చెలాయించిన ఆ పార్టీ ఇప్పుడు అంతర్థానం అయ్యే దశకు చేరింది.ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ దెబ్బతినటంతో దళిత ఓటు బ్యాంకును ఎస్పీ, బీజేపీ వంచుకోబోతున్నాయి. ఈ పరిణామం రేపటి ఎన్నికల్లో ఏ మేరకు ప్రభావం చూపుతుందన్నవి పరిశీలకులలో ఆసక్తి రేపుతోంది. అలాగే, పంజాబ్‌లో కూడా దళిత ఓట్లు రేపటి ఎన్నికల ఫలితాలను నిర్దేశించే అవకాశం ఉంది. దళితుడైన చరణ్‌జీత్ సింగ్ చన్నీ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉ ఒడటం కచ్చితంగా కాంగ్రెస్‌కు అనుకూలించే అంశం. కాబట్టి, దళిత ఓట్లను సంఘటితం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇకపై దళిత రాజకీయాల భవిష్యత్‌ను ఈ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో తెలిసిపోతుంది. బీజేపీ, కాంగ్రెస్‌లు రెండూ దళితుల్లో తమ ఆదరణ పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో దళితులు ఎటు వెళతారు అన్నది చూడాల్సి వుంది.మరోవైపు, బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని ప్రయత్నిస్తున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తమ తమ రాష్ట్రాల వెలుపల రాజకీయ అదృష్టాన్ని ఈ ఎన్నికలతో పరీక్షించుకుంటున్నారు. 2024 ఎన్నికల్లో మోడీ కి ప్రధాన ప్రత్యర్థిగా అవతరించటంపై ఇరువురు నేతలు ఇప్పుడు దృష్టి సారించారు. ఇందులో భాగంగా , కేజ్రీవాల్ తన ఫోకస్ అంతా పంజాబ్ మీదనే కేంద్రీకరించారు. గత ఎన్నికల్లో ఇక్కడ ఆప్ రెండవ అతి పెద్ద పార్టీగా నిలిచింది.మరోవైపు, మమతా బెనర్జీ గోవాలో గెలవాలని సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అయితే, ఆప్‌కు కూడా గోవాలో చెప్పుకోదగిన ఓటింగ్ ఉంది. దాంతో పాటు ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో కూడా బలమైన శక్తిగా ఎదిగి 2024 నాటికి ఆప్‌ని జాతీయ పార్టీగా తీర్చిద్దాలని కేజ్రీవాల్ వ్యూహరచన చేస్తున్నారు. మరోవైపు, మణిపూర్‌లో కీలక శక్తిగా నిలవాలని తృణమూల్ కోరుకుంటోంది. ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాల్లో సత్తా చాటితేనే ఈ రెండు పార్టీలు జాతీయ రాజకీయాలను ప్రభావం చేస్తాయి. 2024 ఎన్నికల నాటికి తమ శక్తని మరింత పెంచుకునేందుకు రేపు అవి సాధించే ఫలితాల మీద ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీలకే కాదు వీటికి కూడా ఐదు రాష్ట్రాల ఎన్నికలు పరీక్షని చెప్పాల్సి వుంటుంది.

## ఖలీఫాతుల్లా భాషా సామాజిక సేవా దృక్పథం అభినందనీయం




ఒంగోలు : హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా రీజియన్ చైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా భాషా సామాజిక సేవా దృక్పథం అభినందనీయమని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పలువురు వక్తలు పేర్కొన్నారు.సౌత్ ఇండియా రీజియన్ చైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా బాషా అధ్యక్షతన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గ్లోబల్ పీస్ సమ్మిట్ సెమినార్ జరిగింది. ఈ సందర్భముగా మాగుంట శ్రీనివా సరెడ్డి మాట్లాడుతూ, భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల గురించి అందరూ తెలుసుకోవాలని కోరారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున 10 కుట్టు మెషిన్లను,ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా నిరుపేదలకు అందించారు. ఈ సందర్భ ముగా మాగుంట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు గురించి అందరూ తెలుసుకోవాలని కోరారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున, ఏపీ మహిళ అభ్యుదయ సమితి (స్వధ్ర గ్రేహ్) అధ్యక్షురాలు తేళ్ల అరుణ హోమ్‌కు ఒక కుట్టు మిషన్ను, మిగతా 9 కుట్టు మెషిన్లను ఎంపీ మాగుంట చేతులమీదుగా నిరుపేదలకు అందించారు.అలానే బొమ్మరిల్లు హోమ్ విద్యా ర్థులకు రగ్గులు, డెఫ్ అండ్ డమ్ (మూగ,చెవిటి) దివ్యాంగులకు, విద్యార్థులకు రగ్గులను మాగుంట శ్రీనివాసులురెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర ప్రముఖులను హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తరపున చిరు సత్కారం చేయటం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ హాజీ షైక్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, టొబాకో బోర్డ్ చైర్మన్ టొబాకో బోర్డ్ చైర్మన్ యడ్లపాటి రఘునాథ్‌బాబు, లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజ శేఖర్, లేబర్ బోర్డ్ చైర్మన్ వల్లూరు జయ ప్రకాష్ నారాయణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆఫ్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు సూదులగుంట శివ రామ కృష్ణప్రసాద్, ఒంగోలు డిప్యూటీమేయర్ వేమూరి సూర్యనారాయణ, బ్రిలియంట్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ షేక్ న్యామతుల్లా బాషా, జనసేన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్,హ్యూమన్ రూట్స్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అన్నిరాష్ట్రాల ప్రతినిధులు, ఒంగోలు నగర ములోని,లయన్స్, జేసిఐ, రోటరీక్లబ్స్ ల అధ్యక్షులు, నగో ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద : డాక్టర్ తాడివలస దేవరాజు, నోబెల్ స్కూల్ అశోక్ బాబు



చీరాల(ఒంగోలు) : యువతకు స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద అని, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవ రాజు,నోబెల్ స్కూల్ అశోక్‌బాబు లు, అన్నారు. ప్రపంచానికి భారతదేశ సంస్కృతిని, సాంప్రదాయాలను, హిందుత్వ గొప్పతనాన్ని మరియు యువతకు స్ఫూర్తిని ఇచ్చిన స్వామి వివేకానంద 159జయంతిని నిర్వహించిన శ్రీ రామకృష్ణ సేవాసమితి కమిటీవారిని, వారిసేవలను ప్రశంసినస్తూ,వాళ్ళకి ప్రత్యేక ధన్యవాదాలను,తెలియజేశారు.సర్విశెట్టి సుబ్బరామయ్య అధ్య క్షతన,స్వామి వివేకానంద 159 వ జయంతి సందర్భంగా చీరాల రోటరీ క్లబ్ ఎదురుగా ఉన్నటువంటి స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి,శ్రీ రామకృష్ణ సేవా సమితి వారి క్యాలెండర్లు మరియు స్వీట్లు పంపిణీ చేశారు. నోబెల్ స్కూల్ అశోక్ మాట్లాడుతూ, ఏదైనా ఆశయం లేని వాడు మాత్రమే పేదవాడని, స్వామివివేకానంద యువతకు ఎంతో స్ఫూర్తినిచ్చినటువంటి మహాను భావుడని తెలిపారు.డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడు తూ, స్వామి వివేకానంద ఆలోచనలను,ఆశయాలను రామకృష్ణ సేవా సమితి వారు ప్రజల్లోకి చాలా చక్కగా తీసుకుని వెళుతున్నారని, యువ త స్వామివివేకానంద స్ఫూర్తితో మంచిమార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.వి.ప్రసాద్ , అన్నంరాజు సుబ్బారా వు, మద్దెల నాగేశ్వరరావు,ఎమ్. స్.ప్రసాద్ రావు, టి. సుబ్బారావు, నోబుల్ అశోక్‌బాబు, పి. రామారావు,జి ఏ వి ప్రసాద్ రావు,విఎస్ఎన్ మూర్తి ,హరిహరరావు ,లోహియా, ఏం సుబ్బారావు, జి.మురళి మాస్టర్, ఎలమంద, నారాయణమూర్తి, టి. కిషోర్ పాల్గొన్నారు.

### విజయవాడ పిడబ్ల్యూడి మైదానంలో...

# ముగిసిన బుక్ ఫెస్టివల్



విజయవాడ: జనవరి 1 నుండి 11 వ వరకు విజయవాడ లోజరిగిన 32 వ బుక్ ఫెస్టివల్ లో స్నేహ గ్రూప్ ఏర్పాటు చేసిన 144 వ స్టాల్ ను కే నారాయణ రావు సిపిఐ నేషనల్ సెక్రెటరీ సందర్శించి స్కూల్ పిల్లలకు ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ చేశారు జిల్లా అధికారులు,కేంద్ర,రాష్ట్ర నాయకులు సందర్శించి స్నేహ సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు, స్నేహ గ్రూప్ చైర్మన్ డా. కటికల శివభాగ్యరావు అంబెడ్కర్,పూలే, బుద్ధని సిద్ధాంతాలను ఆచరించి పే బ్యాక్ టు సొసైటీ పుస్తకం లేక చదువు ఆగకూడదు సహకరిద్దాం అనే మంచి ఆశయంతో పనిచేస్తూ బహుజనుల అబయున్నతికి చేస్తున్న కృషి అభినందనీయం అని సి.పి.ఎం.నేషనల్ సెక్రటరీ K. నారాయణరావు అన్నారు. కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి దానరి.వేరీ ప్రశాంతి క్విజ్ విజేతలకు బహుమతులను అందజేశారు .ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యక్షుడు నమ్మి అప్పారావు, PARS స్టేట్ కోఆర్డినేటర్ Dr. గ.మురళి కృష్ణ,స్నేహ క్లబ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లూరి రజినీకాంత్, అంబేద్కర్ టివి డైరెక్టర్ గురజాల శ్రీనివాసరావు, పార్స్ సభ్యులు యర్రా సత్యనారాయణ, పొన్నూరు ఫార్మర్స్ డైరెక్టర్ T. ప్రతాపీకుమార్ , పి. అప్పాజీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో స్టాల్ ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు ఓ ప్రకటనలో లో అభినందించారు

# శ్రీవారిని దర్శించుకున్న బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి

తిరుమల:తిరుమల శ్రీవారిని బిజెపి నేత విష్ణువర్ధన్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. తరువాత అయన మీడియాతో మాట్లాడారు. కరోనా త్వరగా అంత మవ్వాలని స్వామిని కోరుకున్నా. ఎపి ప్రభుత్వం తీసుకున్న వివాదస్పద నిర్ణయాల వల్ల పేద ప్రజలు అట్టడుగుకు వెళ్లి పోతున్నారు. సామాన్యుడు నేడు ఇసుక,స్టిల్. సిమెంట్ కొనే పరిస్థితిలో లేదు. సినిమా టికెట్లు ధరలు కాదు కనీస అవసర వస్తువుల ధరలు తగ్గించేలా ప్రభుత్వం దృష్టి సారించాలి. ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలోనే ఏ రాష్ట్రానికి ఈ రకమైన పరిస్థితి లేదు. ఆదాయ వనరులు పెంచే విషయంలో ప్రభుత్వం విఫలం అయింది. ఒక చేత్తో ఓటు బ్యాంకు కు తాయిలాలూ వేస్తూ మరో చేత్తో నిత్యవసర సరుకుల ధరలు పెంచుతున్నారు. గడిచిన 30 నెలలు రాష్ట్రాన్ని ప్రభుత్వం తిరోగమనం వైపు తీసుకు వెళ్లింది. ఉన్న 30 నెలలు అవకాశం ఉన్న ప్రభుత్వం రాష్ట్రాన్ని పురోగతి వైపు తీసుకెళ్లాలి. వచ్చే ఎన్నికల్లో బీజేపీ,జనసేన కలిసి పోటీ చేతిస్తుందని పవన్ కళ్యాణ్ స్పష్టంగా తెలియ చేశారు. అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా వైనియం పాలిటిక్స్ చేస్తున్నాయి ఆయన స్పష్టం చేశారు. మాత్రమే రాబోయే రోజుల్లో బిజెపి,జనసేన మాత్రమే కలిసి పోటీ చేస్తుంది. వన్, సైడ్ లవ్,టు సైడ్ లవ్ అని ఆశలు పెట్టుకున్న వ్యక్తులకు పవన్ నిర్ణయంతో స్పష్టం అయింది అనుకుంటున్నాం. 2024 లో బిజెపి,జనసేన పొత్తుతో అధికారంలోకి వస్తేనే ఆంధ్ర ప్రదేశ్ బాగు పడుతుంది. బిజెపి,జనసేన ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు అనేది మా జాతీయ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని అయన అన్నారు.

# ఫ్యామిలీ హీరో కోసం స్టార్స్

## అందరినీ దింపుతున్న అగ్ర నిర్మాత..!



ప్రముఖ నిర్మాత దిల్ రాజు సోదరుడు శిరీష్ తనయుడు ఆశిష్ రెడ్డి "రౌడీ బాయ్స్" అనే సినిమాతో హీరోగా టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. 'హుషారు' ఫేమ్ హర్ష కొనుగంటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ శరవేగంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అయితే దిల్ రాజు తమ ఫ్యామిలీ హీరో లాంచింగ్ మూవీ కోసం టాలీవుడ్ స్టార్స్ అందరినీ రంగంలోకి దింపుతున్నారు. మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ప్రమోషనల్ కంటెంట్ ను వాళ్ళ చేతుల మీదుగా రిలీజ్ చేయిస్తూ.. సినిమాపై బజ్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే 'రౌడీ బాయ్స్' సినిమా ఫస్ట్ లుక్ - ఫస్ట్ సింగిల్ లను సుకుమార్ - విజయ్ దేవరకొండ ఆవిష్కరించారు.అలానే సినిమాలోని 'డే అండ్ నైట్' సాంగ్ ను అల్లు అర్జున్ లాంచ్ చేసి చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో తాజాగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ "రౌడీ బాయ్స్" చిత్రంలోని 'యే జిందగీ' అనే మరో పాటను విడుదల చేశారు. ఈ పాట బాగుందని పేర్కొన్న ప్రభాస్.. ఆశిష్ మరియు మొత్తం టీమ్ కు విషెస్ అందజేశారు.'రౌడీ బాయ్స్' సినిమా ప్రమోషన్స్ లో ప్రభాస్ - బన్నీ - విజయ్ దేవరకొండ వంటి స్టార్స్ భాగం అయ్యారు. టాలీవుడ్ లో స్టార్ ప్రొడ్యూసర్ గా వెలుగొందుతున్న దిల్ రాజు.. తమ్ముడి కొడుకుని హీరోగా సక్సెస్ ఫుల్ గా లాంచ్ చేయడానికి అన్ని విధాలుగా ట్రై చేస్తున్నారు. సినిమాకు భారీ బడ్జెట్ పెట్టడమే కాకుండా.. దీనికి తగ్గట్టుగా పబ్లిసిటీ చేస్తున్నారు. మరి ఆశిష్ కు ఈ మూవీ ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.కాగా 'రౌడీ బాయ్స్' చిత్రాన్ని కాలేజీ బ్యాక్ డ్రాప్ లో యూత్ ఫుల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ గా తెరకెక్కించారు. ఇందులో ఆశిష్ సరసన అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించింది. సహిదేవ్ విక్రమ్ - కార్తీక్ రత్నం - శ్రీకాంత్ అయ్యంగార్ - తేజ్ కూరపాటి - కోమలీ ప్రసాద్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు - శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. హర్షిత్ రెడ్డి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం సమకూర్చారు. మధే సినిమాటోగ్రఫీ అందించగా.. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనింగ్ చేశారు. రామాంజనేయులు ఆర్ట్ డైరెక్టర్ గా.. మధు ఎడిటర్ గా వర్క్ చేశారు.

## డబుల్ స్ట్రాంగ్ సాంగ్ కోసం రామారావు ఆన్ డ్యూటీ..!



మాస్ మహారాజా రవితేజ లైన్ లో పెట్టిన క్రేజీ ప్రాజెక్ట్స్ లో "రామారావు ఆన్ డ్యూటీ" ఒకటి. కొత్త దర్శకుడు శరత్ మండవ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇది వాస్తవ సంఘటనల స్ఫూర్తితో రూపొందుతున్న స్పెషల్ యాక్షన్ థ్రిల్లర్. ఇందులో రవితేజ సరసన రజిషా విజయన్ - దివ్యాన్ష కౌశిక్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. శరవేగంగా జరుగుతున్న 'రామారావు ఆన్ డ్యూటీ' సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ప్రస్తుతం ఈ సినిమాలోని 'సీసా' అనే స్పెషల్ సాంగ్ చిత్రీకరణ జరుగుతోంది. ఈ విషయాన్ని తాజాగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన మేకర్స్.. ఈ పాట షూటింగ్ కు సంబంధించిన ఓ ఫోటోని షేర్ చేశారు.'రామారావు ఆన్ డ్యూటీ' సినిమాలోని డబుల్ స్ట్రాంగ్ సాంగ్ షూట్ ప్రోగ్రెస్ లో ఉందని.. శేఖర్ మాస్టర్ దీనికి కొరియోగ్రఫీ చేస్తున్నారని మేకర్స్ తెలిపారు. శ్యామ్ సీఎస్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. సత్యన్ సూర్యన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. ప్రవీణ్ కెఎల్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. సాహి సురేష్ ఆర్ట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. టీమ్ వర్క్స్ సహకారంతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి 'రామారావు ఆన్ డ్యూటీ' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో రవితేజ నిజాయితీ గల ప్రభుత్వ అధికారి పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ మరియు ఇతర స్పెషల్ పోస్టర్స్ కు మంచి రెస్పాన్స్ లభించింది. ఈ సినిమాలో వేణు తొట్టెంపూడి కీలక పాత్ర పోషిస్తుండగా.. నాజర్ - నరేష్ - పవిత్ర లోకేష్ - రాహుల్ రామకృష్ణ - 'ఈరోజుల్లో' శ్రీ - 'సర్పట్ట' జాన్ విజయ్ - సురేఖ వాణి - మధుసూధన్ రావు - చైతన్య కృష్ణ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. సమ్మర్ కానుకగా 2022 మార్చి 25న 'రామారావు ఆన్ డ్యూటీ' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

## స్వీటీ అనుష్కకు యంగ్ డైరెక్టర్ బంపర్ ఆఫర్



బాహుబలి సిరీస్ చిత్రాలతో స్వీటీ అనుష్క దేశ వ్యాప్తంగా పాపులర్ అయిన విషయం తెలిసిందే. ఈ రెండు చిత్రాలు అనుష్కని పాన్ ఇండియా స్థాయి హీరోయిన్ గా నిలబెట్టాయి. అయితే ఈ సినిమా తరువాత అనుష్కపై ఆఫర్ల వర్షం కురిసింది. బాలీవుడ్ నుంచి కరణ్ జోహార్ లాంటి డైరెక్టర్ తనని బాలీవుడ్ లో పరిచయం చేస్తానని ఆఫర్ చేసినా అనుష్క పెద్దగా పట్టించుకోలేదు. తనకు నచ్చిన సినిమాల్లో మాత్రమే నటిస్తానని బాలీవుడ్ కు వెళ్లే ఉద్దేశం తనకు లేదని చెప్పి షాకిచ్చింది. బాహుబలి తరువాత సెలెక్టీవ్ గా సినిమాలు చూస్తున్న అనుష్క క్యారెక్టర్ నచ్చుడంతో నిశ్శబ్దం మూవీ చేసిన విషయం తెలిసిందే. తెలుగు తమిళ కన్నడ మలయాళ భాషల్లో విడుదలైన ఈ చిత్రం ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయింది. దీంతో మరి కొంత సమయం తీసుకున్న అనుష్క ప్రస్తుతం మూవీ క్రియేషన్స్ నవీన్ పొలిశెట్టితో నిర్మిస్తోన్న ప్రయోగాత్మక చిత్రంలో నటిస్తోంది అనుష్క. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో వుంది.ప్రస్తుతం సైలెంట్ గా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ మూవీ షూటింగ్ లో బిజీగా వుంది అనుష్క. ఇదిలా వుంటే తాజాగా స్వీటీ కి యంగ్ డైరెక్టర్ బంపర్ ఆఫర్ ఇచ్చినట్టుగా తెలిసింది. భీష్మతో సూపర్ హిట్ ని సొంతం చేసుకున్నాడు యంగ్ డైరెక్టర్ వెంకీ కుడుముల. ఈ మూవీ తరువాత కొంత విరామం తీసుకున్న వెంకీ కుడుముల మహేష్ తో సినిమా చేయాలని ప్రయత్నాలు చేశారు కానీ వర్కవుట్ కాకపోవడంతో మెగాస్టార్ చిరంజీవికి కథ వినిపించారు. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య నిర్మించడానికి ముందుకొచ్చారు.ఈ ప్రాజెక్ట్ ని అధికారికంగా నిర్మాత డీవీవీ దానయ్య ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇందులో చిరుకు జోడీగా ఎవరు నటిస్తారన్నది గత కొన్ని రోజులుగా ఆసక్తిగా మారింది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో మెగాస్టార్ కు జోడీగా స్వీటీ అనుష్క నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. ఇటీవలే ఆమెతో చర్చించిన మేకర్స్ స్వీటీని చిరుకు జోడీగా ఫైనల్ చేశారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి.మెగాస్టార్ చిరంజీవి మునుపెన్నడూ లేనంతగా వరుస చిత్రాల్లో నటిస్తూ షాకులమీద షాకులిస్తున్నారు. ప్రస్తుతం ఆచార్యలో నటిస్తున్న చిరు మలయాళ సూపర్ హిట్ లూసీఫర్ ఆధారంగా గాడ్ ఫాదర్ని తమిళ హిట్ చిత్రం ఆధారంగా భోళా శంకర్ ని చేస్తున్నారు. వీటితో పాటు బాబీ డైరెక్షన్ లో ఓ మూవీని పట్టాలెక్కించారు. ఈ చిత్రాలతో పాటు తాజాగా వెంకీ కుడుముల చిత్రానికి ఓకే చెప్పేసిన విషయం తెలిసిందే.

# హాట్ నెస్ మీ కళ్ళలో ఉంది.. నా థైస్ లో కాదు!!



హాట్ నెస్ మీ కళ్ళలో ఉంది.. నా తొడలలో కాదు!! .. ఈ కొటేషన్ ఇచ్చింది ఎవరో తెలుసా? జూనియర్ సమంత అలియాస్ అషురెడ్డి. బిగ్ బాస్ బ్యూటీగా పాపులరైన ప్రముఖ యాంకర్ ఆశు రెడ్డి తన గ్లామర్ కంఎంట్ తో ఇప్పటికే కుర్రకారుకు చెమటలు పట్టిస్తున్న సంగతి తెలిసిందే. ఆర్జీవీతో బోల్డ్ ఇంటర్వ్యూ పేరుతో బోలెడంత హంగామా సృష్టించిన అషురెడ్డి బిగ్ బాస్ తెలుగు సీజన్ 3 లో హౌస్ మేట్ గా సత్తా చాటి దానిని తనకు అనువుగా మార్చుకుంటోంది. పరిశ్రమలో హీరోయిన్ గా ఎదగాలన్న తపనతో హార్డ్ వర్క్ చేస్తోంది. రామ్ గోపాల్ వర్మ డ్యాషింగ్ బోల్డ్ ఇంటర్వ్యూ అషురెడ్డికి ఎంత కలిసొచ్చింది? అన్నది అటుంచితే అసలు తను ఉంది అన్నది ప్రపంచానికి ఈజీగా తెలిసొచ్చింది ఈ ఇంటర్వ్యూతోనే. ఆ ఇంటర్వ్యూలో ఆర్జీవీ .. ఈ బ్యూటీ తొడల గురించి వ్యాఖ్యానించినప్పుడు ఆమె వీడియోలో అతని ముఖంపై పంచ్ విసిరి వేడెక్కించింది. ఆ తర్వాతా సోషల్ మీడియాలో దూకుడు తగ్గలేదు. నిరంతర ఫోటోషూట్లతో ఈ బ్యూటీ ట్రెండింగ్ గా మారింది. అషు రెడ్డి తాజాగా మరో బోల్డ్ స్టేట్మెంట్ ఇచ్చింది. తాజా డిజైనర్ లుక్ ని ఆవిష్కరించే ఫోటోలను పోస్ట్ చేస్తూ.. హాట్ నెస్ మీ కళ్ళలో ఉంది.. నా తొడలలో కాదు!! అని వ్యాఖ్యను జోడించింది. ప్రస్తుతం ఈ క్యాప్షన్ ఫోటోలు వైరల్ గా మారాయి. వేలు లక్షల్లో లైక్ లు పడుతున్నాయ్. నేటితరం నటీమణులకు వెబ్ సిరీస్ ల పరంగా ఆఫర్లకు కొదవేమీ లేదు. అటుపై పెద్ద తెరపైనా నిరూపించుకునేందుకు ఆఫర్లు క్యూ కడుతున్నాయి. ఇషా రెబ్బా తరహాలో పాపులరయ్యేందుకు అషుకి అవకాశం ఉన్నా కానీ ఇంకా సరైన బిగ్ అనౌన్స్ మెంట్ రాలేదు. తననుంచి అభిమానులు కోరుకుంటున్న ఆ ప్రకటన ఎప్పుడొస్తుందో చూడాలి.

# రాజశేఖర్ కి శివలింగం సెంటిమెంట్!





రాజశేఖర్ ఎక్కడికి వెళ్లినా జీవితతో పాటు ఆయన ఇద్దరు కూతుళ్లు వెంట ఉండవలసిందే. వాళ్లు వెంట లేకుండా అసలు ఆయన ఎక్కడా కనిపించరు. రాజశేఖర్ కి తన కూతుళ్లంటే ఎంత ప్రేమ అనేది ఆయన మాటల ద్వారా తెలిసిపోతూనే ఉంటుంది. ఆయన తన ఇద్దరి కూతుళ్లకు శివాని .. శివాత్మిక అనే పేర్లు పెట్టారు. పెద్ద కూతురు 'అద్భుతం' సినిమా ద్వారా చిన్న కూతురు 'దొరసాని' ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తన కూతుళ్లకు ఆ పేర్లు పెట్టడానికి కారణం .. తన ఇష్టదైవం శివుడు కావడమేనని తాజాగా 'ఆలీతో సరదాగా' కార్యక్రమంలో రాజశేఖర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జీవిత మాట్లాడుతూ .. "ఫస్టు పాప పుట్టినప్పుడు శివాని అనే పేరు పెట్టేశాము. రెండవసారి బాబు పుడితే శివ అనే పేరు పెడదామని అనుకున్నాము. కానీ రెండవ సారి కూడా పాపనే పుట్టింది. దాంతో శివాత్మిక అనే పేరు పెట్టడం జరిగింది. రాజశేఖర్ గారు శివ భక్తుడు .. ఆయన మెడలో చిన్న శివలింగం ఉంటుంది. తనకి శివుడంటే చాలా ఇష్టం కనుక .. గోల్డ్ తో చిన్న శివలింగం చేయించుకుని మెడలో వేసుకున్నారు. చిత్రమైన విషయమేమిటంటే ఆ శివలింగం ఇప్పటికీ రెండు మూడుసార్లుపోయింది. అయినా మళ్లీ అది ఆయన దగ్గరికే వచ్చింది.ఒక సారి ఆ చైన్ పోయింది .. దొరికిందని తెచ్చి ఇచ్చారు. మరోసారి చెన్నై ఫిల్మ్ సిటీలో జాగింగ్ కి వెళితే అక్కడ ఆ శివలింగం పోయింది. రూమ్ కి వచ్చేసిన తరువాత చూసుకుంటే చైన్ కి శివలింగం లేదు. అంత పెద్ద ఫిల్మ్ సిటీలో అంత చిన్న శివలింగం ఎక్కడని వెతుకుతాం .. ఎలా దొరుకుతుంది? కష్టమేనని ఆయనతో అన్నాను. అయినా ఆయన ఆ శివలింగం గురించే ఆలోచన చేస్తూ కూర్చున్నారు. ఆ తరువాత అక్కడి వాచ్ మెన్ కి కాల్ చేసి ఆ శివలింగం పోయిన విషయం చెప్పారు. అది తనకి చాలా సెంటిమెంట్ అనీ .. ఎవరికి దొరికినా తీసుకోమని .. తాను డబ్బులు ఇస్తానని చెప్పారు. మరుసటి రోజు ఆ శివలింగం దొరికిందని చెప్పేసి ఫోన్ వచ్చింది .. ఆ తరువాత ఆ శివలింగాన్ని తెచ్చి ఇచ్చారు. అంత చిన్న శివ లింగం పోయినప్పటికీ ఆయనకి మళ్లీ మళ్లీ ఎలా దొరుకుతుందని నేను ఆశ్చర్యపోతుంటాను. 'అల్లరి ప్రియుడు' సినిమా షూటింగు సమయంలో కూడా ఆ శివలింగం పోయింది .. మళ్లీ దొరికింది. ఆయ న శివభక్తుడు .. ఆ శివలింగం మళ్లీ మళ్లీ దొరకడం వెనుక ఏదో కారణం ఉందని నాకు అనిపిస్తూ వుంటుంది" అంటూ జీవిత చెప్పుకొచ్చారు.



## బాలయ్య నెక్స్ట్ మాస్ ప్రాజెక్ట్ పై లేటెస్ట్ బజ్..!

నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన రీసెంట్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ చిత్రం "అఖండ". గత డిసెంబర్ లో రిలీజ్ అయ్యిన ఈ చిత్రం ఆ ఏడాదిలోనే బిగ్హిట్ గానే కాకుండా బాలయ్య కెరీర్ లోనే అతి పెద్ద హిట్స్ లో ఒకటిగా నిలిచింది. మరి ఈ సినిమా తర్వాత నుంచి బాలయ్య ఎలాంటి లైనప్ ని సెట్ చేసుకుంటాడా అనే ప్రశ్నకి సాలిడ్ సమాధానమే ఇచ్చాడని చెప్పాలి.తన నెక్స్ట్ సినిమా మరో మాస్ దర్శకుడు గోపీచంద్ మలినేనితో అనౌన్స్ చేసి మరోసారి రోరింగ్ రెస్పాన్స్ని అందుకున్నారు. మరి ఈ సినిమాని కూడా అదిరే క్యాస్టింగ్ తో సిద్ధం చేస్తున్న మేకర్స్ సినిమా షూటింగ్ స్టార్ట్ చెయ్యడానికి ముహూర్తం ఫిక్స్ చేసినట్టు బజ్ వినిపిస్తుంది.మరి ఈ లేటెస్ట్ బజ్ ప్రకారం ఈ భారీ మాస్ ప్రాజెక్ట్ ఈ జనవరి 21 నుంచి స్టార్ట్ అవ్వనున్నట్టు తెలుస్తుంది. దీనిని కూడా సాధ్యమైనంత త్వరగా కంప్లీట్ చెయ్యాలని చూస్తున్నారట. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com